


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక :160 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 160 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE FRI 14 FEBRUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## విద్యార్థులతో పవన్ కల్యాణ్ సెల్ఫీ..



పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దక్షిణాది రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక యాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా ఆయన తమిళనా డులో పర్యటిస్తున్నారు. కుంభకోణం లోని ఆదికుంభే శ్వరర్ ఆలయాన్ని

వివరాలు 2లో..

## ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం

- తైవాన్ అధికారుల బృందంతో మంత్రి నారా లోకేశ్ భేటీ
- తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్‌తో మంత్రి చర్చలు
- ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం కోరిన మంత్రి
- ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధితో లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం కోరారు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్. ఉండవల్లి నివాసంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్‌తో నారా లోకేశ్ చర్చలు జరిపారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ తయారీ రంగాల్లో తైవాన్ అగ్రగామిగా ఉంది. సమావేశంలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ తీసుకొచ్చిన పాలసీలు, తీసుకున్న చర్యల గురించి నారా లోకేశ్ తైవాన్ ప్రతినిధుల బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తీసుకొచ్చిన పాలసీలు, అనుమతుల దగ్గర నుండి ఉత్పత్తి ప్రారంభం వరకూ ప్రభుత్వం నుండి అందిస్తున్న సహకారం గురించి మంత్రి వివరించారు.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ పద్ధతిలో కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి పలు ఉదాహరణలతో వివరించారు. 2014-19 వరకూ తిరుపతిలో ఎలక్ట్రానిక్స్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి కల్పించిన మౌలిక సదుపాయాలు, అక్కడ ఏర్పాటైన అనేక కంపెనీలు తద్వారా వేలాదిగా యువతకు లభించిన ఉద్యోగ అవకాశాల గురించి తైవాన్ బృందం దృష్టికి తీసుకెళ్లారు.ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అందుకే వీటిని ప్రాధాన్యత రంగాలుగా గుర్తించి పని చేస్తున్నామని నారా లోకేశ్ అన్నారు. తైవాన్‌లో ఉన్న అనేక కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలనే ప్రణాళికలతో ఉన్నాయని, ఆ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేందుకు సహకారం అందించాలని లోకేశ్ కోరారు.ఆయా కంపెనీలు సులభంగా కార్యకలాపాలు ప్రారంభించే విధంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ ప్రత్యేక పార్కులు ఏర్పాటుకు సహకరించాలని మంత్రి కోరారు. ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తైవాన్ బృందం తెలిపింది. ఈ సమావేశంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్, నెక్సస్ ఇండో కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ ఎరిక్ చాంగ్, ఏపీ ప్రభుత్వం తరపున ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.

## వంశీ అరెస్ట్..



### కృష్ణలంక పీఎస్ వద్ద హైడ్రామా

- వల్లభనేని వంశీపై కిడ్నాప్ కేసు.. ఎస్సీ, ఎస్టీతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు
- గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు
- కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసినట్టు కేసు నమోదు
- వంశీపై ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ బంధువులు

పెన్ పవర్ డెస్క్:గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ రాయదుర్గంలోని మైహోం భుజాలోని అపార్ట్ మెంట్ లో ఉన్న ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని విజయవాడకు తరలిస్తున్నారు. వంశీపై కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్లతో పాటు బీఎన్ఎస్ సెక్షన్లు 140(1), 308, 351(3),

వివరాలు 2లో..

## కేసు నుంచి తప్పించుకునేందుకు వల్లభనేని వంశీ మరో తప్పు చేశాడు



- కక్షపూరిత రాజకీయాలు చేసి ఉంటే నెలలోపు అందరినీ లోపల వేయించేవాళ్లమన్న కొల్లు
- చట్టం తన పని తాను చేసుకుపోతుందని వ్యాఖ్య
- వంశీ పాపాల పుట్ట బద్దలైందన్న దేవినేని ఉమా

వివరాలు 2లో..

## నూతన ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్రం

- దశాబ్దాల నాటి చట్టం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకు వస్తున్న కేంద్రం
- విపక్షాల నిరసనల మధ్య బిల్లును ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
- సభ నుండి వాకౌట్ చేసిన విపక్షాలు



పెన్ పవర్ డెస్క్: కేంద్ర ప్రభుత్వం నూతన ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ విపక్షాలు

వివరాలు 2లో..

## ఏపీలో మనిషికి సోకిన బర్డ్ ఫ్లూ

- తొలి కేసు నమోదైందని నిర్ధారించిన వైద్య శాఖ
- మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసిన అధికారులు
- ఉభయ గోదావరి జిల్లాల్లో 50 లక్షల కోళ్ల మృతి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ లో బర్డ్ ఫ్లూ కలకలం రేగుతోంది. ఏలూరు జిల్లాలో ఓ వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకినట్లు వైద్యశాఖ అధికారులు నిర్ధారించారు. జిల్లాలోని ఉంగుటూరు మండల పరిధిలో కోళ్ల ఫారం సమీపంలో ఉంటున్న వ్యక్తికి ఈ వైరస్ సోకినట్లు తేలింది. దీంతో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి బర్డ్ ఫ్లూ లక్షణాలు ఉన్న

వివరాలు 2లో..

## సభ్య సమాజం తల దించుకునేలా వంశీ ప్రవర్తన ఉంటుంది

- వల్లభనేని వంశీ అరెస్టుపై ఎమ్మెల్యే యార్లగడ్డ, ఆర్టీసీ ఛైర్మన్ ఏమన్నారంటే..!
- సభ్య సమాజం తల దించుకునేలా వంశీ ప్రవర్తన ఉంటుందన్న యార్లగడ్డ వెంకటరావు
- వైసీపీలో అవమానాలు భరించలేక తాను పార్టీ మారానన్న ఎమ్మెల్యే యార్లగడ్డ
- జగన్‌కు రౌడీలంటే ఇష్టమని, అందుకే వల్లభనేని వంశీని పార్టీలోకి తీసుకున్నారని వ్యాఖ్య
- అక్రమ కేసులు బనాయించే సంస్కృతి వైసీపీ పార్టీదేనన్న ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ
- వంశీ హయాంలో గన్నవరంలో 4వేల కోట్ల దోపిడీ జరిగిందని ఆరోపణ

వివరాలు 2లో..



## వల్లభనేని వంశీని ఎందుకు అరెస్టు చేశారో అర్థం కావడం లేదు

- వల్లభనేని వంశీ అరెస్టుపై వినతిపత్రం ఇచ్చేందుకు డీజీపీ కార్యాలయానికి వచ్చామన్న అంబటి
- కుట్రపూరితంగా, అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపణ
- వంశీని కలిసేందుకు భార్య వచ్చినా ఆంక్షలు పెట్టారని ఆవేదన



పెన్ పవర్ డెస్క్:తమ పార్టీ నేత వల్లభనేని వంశీని ఎందుకు అరెస్ట్ చేశారో అర్థం కావడం లేదని, దీనిపై దిగ్భ్రాంతికి గురయ్యా మని వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. వల్లభనేని వంశీ ఒకటి రెండు కేసుల్లో ముద్దాయిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో గన్నవరం తెలుగుదేశం

వివరాలు 2లో..

## అలా చేసి చికెన్, గుడ్లు తినొచ్చు.. భయపడాల్సిన పనిలేదు

- ఏపీలో అంతకంతకూ విస్తరిస్తోన్న బర్డ్ ఫ్లూ వైరస్
- ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 50లక్షలకు పైగా కోళ్లు మృతి
- ఏపీలో భారీగా పడిపోయిన చికెన్ ధరలు
- అనవసర అపోహలకు గురికావద్దని మంత్రి అచ్చెన్నాయుడు సూచన
- ఉడికించిన చికెన్, గుడ్లు తింటే ప్రమాదం ఏమీలేదన్న మంత్రి



పెన్ పవర్ డెస్క్:ఏపీలో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో దీని తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఈ వైరస్ కారణంగా ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 50లక్షలకు పైగా కోళ్లు మృతిచెందినట్లు సమాచారం. బర్డ్ ఫ్లూపై సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం, అధికారుల హెచ్చరికల నేపథ్యంలో ఏపీలో చికెన్ ధరలు భారీగా పడిపోయాయి.

వివరాలు 2లో..

## టీడీపీ ఎమ్మెల్యే చింతమనేనిపై హత్యాయత్నం



- రాత్రి ఓ వివాహానికి వెళ్లిన చింతమనేని
- ఆయన వాహనానికి తన వాహనం అడ్డు పెట్టిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే
- గన్ మెన్ గన్ లాక్కుని కాల్పులకు యత్నించారన్న టీడీపీ శ్రేణులు

పెన్ పవర్ డెస్క్:టీడీపీ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై హత్యయత్నం జరిగింది. దీంతో, దెందులూరులో తీవ్ర ఉద్రిక్త

వివరాలు 2లో..

## వల్లభనేని వంశీ లాంటి మరో నాలుగు మృగాలను కూడా అరెస్ట్ చేయాలి

- వల్లభనేని వంశీ ఒక మృగం అన్న సోమిరెడ్డి
- వంశీ వాడిన భాషకు ఫ్యాక్షన్ ఏరియాలో అయితే చంపేసేవారని వ్యాఖ్య
- వంశీలాంటి వారిని శిక్షిస్తేనే సమాజానికి మంచిదన్న సోమిరెడ్డి




పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేత వల్లభనేని వంశీని విజయవాడ పోలీసులు అరెస్ట్ చేయడం ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు పు ట్టిస్తోంది. హైదరాబాద్ లో వంశీని అదుపులోకి తీసుకున్న పోలీసులు విజయవాడకు తీసుకొస్తున్నారు.

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో అనుమతులు లేని హోర్డింగులను తొలగిస్తున్న హైడ్రా



- శంషాబాద్, తెల్లాపూర్ సహా పలు ప్రాంతాల్లో అక్రమ హోర్డింగుల తొలగింపు
- ఇప్పటి వరకు 53 భారీ హోర్డింగులను తొలగించిన హైడ్రా
- కోమటికుంట చెరువులోని అక్రమ నిర్మాణాల కూల్చివేత

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్: హైదరాబాద్ నగరంలో అనుమతులు లేని హోర్డింగులపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలను

## ఎడిటర్ వ్యూ

# నేరరాజకీయాలపై సుప్రీం కొరడా...

ఈ దేశంలో ఎవరికీ లేనన్ని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకు ఉన్నాయి. చట్టాలు చేసే వారిగా చట్టసభ ప్రతినిధులుగా వారిదే ఫైనల్. చేసిందే చట్టం, చెప్పిందే వేదం అన్నట్లుగా ఉంది. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా దోషిగా తేలి ఆరేళ్ల పాటు పోటీకి అనర్హత వేటు తర్వాత తిరిగి మళ్లీ పోటీ చేసే అవకాశం దక్కుతోంది. ఇది ఎలా సాధ్యం? చట్టాలు ఉల్లంఘించిన వారికి మళ్లీ చట్టాలు చేసే పవిత్రమైన బాధ్యత ఎలా అప్పగిస్తారు? చట్టాలు చేసే వాళ్లు ఎంత పవిత్రంగా ఉండాలి? ఇదీ సుప్రీం కోర్టు ఆందోళన.ఎన్నికల్లో పోటీ చేయాలంటే ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగానికి రాజీనామా చేసి నామినేషన్ వేయాల్సిందే. ఇలా సవాలక్ష రూల్స్ ఉంటాయి. అదే ప్రజాప్రతినిధి విషయమే తీసుకుంటే ఎమ్మెల్యేగా ఉంటే ఆ పదవికి రాజీనామా చేయకుండానే ఎంపీకి పోటీ చేయొచ్చు. ఇలా వీరికి సవాలక్ష వెసులుబాట్లు ఉంటాయి. ఒకరికి అలా.. ఒకరికి ఇలా.. ఎందుకిలా? రూల్స్ అన్నీ ఇతరులకే. కానీ చట్టసభలకు పోటీ చేసే వారికి మాత్రం ఇవేవీ లేవు. ఒకవేళ తప్పు చేసి కోర్టుల్లో దోషిగా తేలినా సరే ఆరేళ్ల బ్యాన్ ఉంటుంది.ఆ తర్వాత షరా మామూలే. మళ్లీ రాజకీయాల్లోకి వచ్చి పోటీ చేయొచ్చు. మళ్లీ చట్టాలు చేసే చట్టసభల్లో అడుగు పెట్టొచ్చు. ఇదీ ఇప్పటి వరకు ఉన్న లెక్క. మరి రాబోయే రోజుల్లో పరిస్థితి మారుతుందా? లేటెస్ట్ గా సుప్రీం కోర్టు ముందుకొచ్చిన మ్యాటర్ కీలకంగా మారింది. అత్యున్నత న్యాయస్థానం చేసిన కీలక వ్యాఖ్యలు కూడా అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేసింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. ఈ సందర్భంగా జరిగిన ఎంక్వైరీలో కీలక వాద ప్రతివాదాలు జరిగాయి. ఒక కొత్త చర్చకు తెరలేచింది.నేరాలు చేసి, దోషులుగా తేలిన వారు ఆరేళ్ల నిషేధం తర్వాత పవిత్రంగా అయిపోతారా? అన్న చర్చ తెరపైకి వచ్చింది. చట్టాలు చేసి అవే చట్టాలను ఉల్లంఘించిన వారు మళ్లీ పోటీ చేసేందుకు ఎలా అనుమతిస్తారన్నది సుప్రీం కోర్టు ప్రశ్న. ఇది జనం ప్రశ్న కూడా. సమాజంలో ఎవరికీ లేని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకే ఎందుకు అన్నది స్ట్రెయిట్ పాయింట్.అసలు మీ అభిప్రాయం చెప్పండి అని సుప్రీం కోర్టు అటు కేంద్రాన్ని, ఇటు ఎన్నికల సంఘానికి సూచించింది. 3 వారాల్లోగా సమాధానం కోరింది. ఒకవేళ కేంద్రం, ఈసీ జవాబు చెప్పకపోయినా ఈ ఇష్యూను ముందుకు తీసుకెళ్తామని ధర్మాసనం క్లారిటీ ఇచ్చింది. తదుపరి విచారణను మార్చి 4 కి కోర్టు వాయిదా వేసింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి దోషిగా తేలితే, అతడు జీవితాంతం సర్వీసుకు దూరంగా ఉంటాడు. మరి దోషిగా తేలిన వ్యక్తి పార్లమెంటుకు ఎలా తిరిగి రాగలడు? చట్టాన్ని ఉల్లంఘించేవారు చట్టాలను ఎలా తయారు చేయగలరు అని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది వాలిడ్ పాయింట్. దీనిపై ఆలోచన చేయాల్సింది కేంద్రం, ఎన్నికల సంఘమే.

ప్రజాప్రతినిధులపై చాలా కేసులు ఉంటాయి. అందులో తీవ్రమైనవి కూడా ఉంటాయి. అలాంటి వాటి విచారణ అయితే నత్తనడకన సాగుతున్నాయి. వీటిపైనా సుప్రీం ఆందోళన వ్యక్తం చేసింది. ఏళ్లకేళ్లు ఈ విచారణలు ఏంటని ప్రశ్నించింది. రాష్ట్రాల్లో విచారణ పదే పదే వాయిదా పడుతుందని, అందుకు కారణాలను కూడా చెప్పలేని పరిస్థితి ఉందని అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సుప్రీంకోర్టుకు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే కోర్టులు ఇంకా ఏర్పాటు చేయని రాష్ట్రాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. అంతే కాదు తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని రాజకీయ పార్టీల్లో కీలక పదవుల్లో ఉండకుండా ఎన్నికల సంఘం ఒక నిబంధనను చేయలేదా అని హన్సారియా కోర్టుకు సూచించారు.అటు న్యాయవాది బీజేపీ నేత అశ్విని ఉపాధ్యాయ్ 2016లో నేరచరిత్ర ఉన్న వారు పోటీ చేసే విషయంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిలో 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్ల రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేశారు. పొలిటికల్ పార్టీలు క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలను గుర్తించి వారినే ఎందుకు పోటీకి దింపలేకపోతున్నాయన్న పాయింట్ ను వివరిస్తున్నారు. దోషులుగా తేలిన పొలిటీషియన్స్ ను పోటీ నుంచి లైఫ్ టైమ్ బ్యాన్ చేయాలని, వారిపై వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని ఉపాధ్యాయ్ తరపు లాయర్ సుప్రీం దృష్టికి తీసుకొచ్చారు.ఒకవైపు సుప్రీం కోర్టు వ్యాఖ్యలు, ఇంకోవైపు పిటిషన్ల సంగతి ఒకలా ఉంటే.. రాజకీయ వర్గాల వాదన మరోలా ఉంటోంది. కొన్ని సందర్భాల్లో ప్రత్యర్థిని అణగదొక్కేందుకు కక్షపూరితంగా కేసులు పెడితే పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నారు. అలాంటి సందర్భాల్లో పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఉంటుందంటున్నారు. అటు క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వారు ఎన్నికల్లో పోటీ చేయడం లేదా రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడంపై లైఫ్ టైమ్ బ్యాన్ విధించాలనే ఆలోచనను 2020 డిసెంబర్‌లో సుప్రీంకోర్టులో న్యాయ మంత్రిత్వ శాఖ దాఖలు చేసిన అఫిడవిట్‌లో తిరస్కరించింది.అత్యాచారం, హత్య వంటి తీవ్ర నేరాల్లో దోషులుగా తేలిన 46 నుంచి 48 శాతం మంది 2-3 ఏళ్ల శిక్ష అనంతరం ఎంపీ/ఎమ్మెల్యేగా ఎన్నికై తిరిగి చట్టసభలకు వస్తున్నారని.. ఇది ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్లకు సవాల్‌గా పరిణమించిందని పిటిషనర్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ లాయర్ వికాస్ సింగ్ అంటున్నారు. అన్ని పార్టీలూ నేరచరితులను పార్లమెంటుకు పంపుతూనే ఉన్నాయంటున్నారు. శిక్ష పడ్డవారు పార్టీ పదవుల్లో ఉండరాదంటూ ఈసీ స్పెషల్ గా గైడ్ లైన్స్ జారీ చేయవచ్చన్నారు అమికస్ క్యూరీ. దీనిపై జస్టిస్ మన్మోహన్ స్పందిస్తూ.. శిక్షపడిన వారు పార్టీ పదవుల్లో ఉండొద్దని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తోనో పార్టీని నిర్వహిస్తారని చెప్పడం ఇక్కడ వ్యవస్థల్లో ఏం జరుగుతుందన్నది తెలుతున్న విషయం.ప్రజాప్రతినిధులప్రజా ప్రతినిధులపై కేసులను వేగంగా పరిష్కరించే విషయాన్ని హైకోర్టులే పర్యవేక్షించాలని 2023లో నాటి సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం నిర్ణయించింది. ఆ కారణంతో ఆ అంశాన్ని తమ ద్విసభ్య బెంచ్ రీ-ఓపెన్ చేయడం సరైంది కాదని, దీన్ని విస్తృత ధర్మాసనానికి అప్పజెప్పాల్సిందిగా సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నాకు నివేదించాలని సుప్రీం న్యాయమూర్తులు నిర్ణయించారు. నిజానికి ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణ పెండింగ్ లో పడడానికి చాలా కారణాలుంటున్నాయి.లోక్‌సభకు తాజాగా ఎన్నికైన 543 మందిలో 46 శాతం అంటే 251 మంది నేరచరితులు ఉన్నారని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫామ్స్ ంఆఖీ రిపోర్ట్ ఇచ్చింది. ఈ 251 మందిలో 27 మంది ఆల్రెడీ దోషులుగా తేలారు. నేర చరితులు ఇంత భారీ సంఖ్యలో లోక్ సభకు ఎన్నికవడం ఇదే మొదటిసారి అని ఏడీఆర్ చెబుతోంది. అందుకే ఈ సబ్జెక్ట్ హాట్ టాపిక్ గా మారుతోంది. 2014 ఎన్నికల్లో 34 శాతం అంటే 185 మంది, 2009లో 30 శాతం అంటే 162 మంది, 2004లో 23 శాతం అంటే 125 మంది క్రిమినల్ కేసులున్న వారు లోక్‌సభకు ఎన్నికైనట్లు ఏడీఆర్ ఇప్పటికే రిపోర్ట్స్ ఇచ్చింది. సో ఒక ఫ్రేమ్ వర్క్ రావాల్సిన అవసరమైతే కనిపిస్తోంది. మిగితా పనులు వేరు.. చట్టాలు చేసే చట్టసభలు వేరు. అక్కడ చట్టాలను ఉల్లంఘించే వారు ఉంటే సమస్యలు పెరుగుతాయన్నది ప్రజాస్వామిక వాదుల ఆందోళన. మరి ఈ విషయంలో కేంద్రం, ఎన్నికల సంఘం, అత్యున్నత న్యాయస్థానం ఎలా ముందుకు వెళ్తాయి.. విచారణ ఎలాంటి మలుపులు తిరుగుతుంది.. పోటీ చేసే విషయంలో ఎలాంటి కొత్త రూల్స్ వస్తాయన్నది తేలాల్సి ఉంది.

## నూతన ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్రం

- మొదటి పేజీ తరువాయి
లోక్‌సభ నుండి వాకౌట్ చేశాయి. ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. ఇందులో భాగంగా ఆదాయపు పన్ను నూతన బిల్లు-2025ను పార్లమెంటు ముందుకు తీసుకువచ్చింది.

విపక్షాల నిరసనల మధ్య నిర్మలా సీతారామన్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. దీంతో విపక్షాలు సభ నుండి వాకౌట్ చేశాయి. ఆ తర్వాత కాసేపటికి లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఇప్పటివరకు ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో ఇది సంక్లిష్టంగా మారింది. పన్ను చెల్లింపుదారులకు వ్యయాలు పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు.

## అలా చేసి చికెన్, గుడ్లు తినొచ్చు.. భయపడాల్సిన పనిలేదు

- మొదటి పేజీ తరువాయి
అటు కస్టమర్లు రాకపోవడంతో చికెన్ సెంటర్లు బోసి పోతున్నాయి.

ఈ క్రమంలో తాజాగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు బర్డ్ ఫ్లూపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించారు. ఉడికించిన చికెన్, గుడ్లు తింటే ప్రమాదం ఏమీలేదని ఆయన స్పష్టం చేశారు. బర్డ్ ఫ్లూపై సోషల్ మీడియా, కొన్ని పత్రికలు భయాందోళనలు సృష్టిస్తున్నాయని, అలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు.

కేంద్రం, శాస్త్రవేత్తలతో చర్చించామని చెప్పిన మంత్రి.. కోళ్లకు వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటర్ వరకే ఇది పరిమితం అవుతుందని చెప్పినట్లు అచ్చెన్నాయుడు వెల్లడించారు.

# కేసు నుంచి తప్పించుకునేందుకు వల్లభనేని వంశీ మరో తప్పు చేశాడు

గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు నుంచి తప్పించుకునేందుకు వైసీపీ నేత వల్లభనేని వంశీ మరో తప్పు చేశాడని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలు పేట్రేగిపోయారని మండిపడ్డారు.

కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని వైసీపీ నేతలు అంటున్నారని... కక్షపూరితంగా రాజకీయాలు చేయాలనుకుంటే అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే అందరినీ లోపల వేయించేవాళ్లమని రవీంద్ర అన్నారు. ఒక నాయకుడు క్యాసినో పెట్టి, నోరుంది కదా అని బూతులు తిట్టాడని... మరో నాయకుడు కట్టుకున్న భార్యనే బియ్యం స్కామ్ లో ఇరికించాడని... ఇంకో నాయకుడు టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడ్డాడని... ఇలాంటి చర్యలను ఉపేక్షించాలా? అని ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ... ఫిర్యాదు చేసిన వ్యక్తినే కిడ్నాప్ చేసి తప్పుడు సాక్ష్యాలు చెప్పించారని మండిపడ్డారు. వంశీ వందల కోట్ల దోపిడీకి పాల్పడ్డాడని అన్నారు. అరెస్ట్ సమయంలో వంశీ ఎవరితో ఫోన్ లో మాట్లాడారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వంశీ పాపాల పుట్ట బద్దలైందని అన్నారు.

# సభ్య సమాజం తల దించుకునేలా వంశీ ప్రవర్తన ఉంటుంది

**పెన్ పవర్ డెస్క్:**గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మాజీ మంత్రి వల్లభనేని వంశీని పోలీసులు ఈ రోజు ఉదయం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన అరెస్టుపై గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు.

సభ్య సమాజం తల దించుకునేలా వంశీ ప్రవర్తన ఉంటుంది: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు

ధన, మాన, ప్రాణాలను రక్షించాల్సినవారే చీడ పురుగుల్లా తయారయ్యారని, నాయకుడు మంచోడైతే సమాజానికి మంచి జరుగుతుందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పెద్ద పెద్ద మహానుభావులు పుట్టిన నేలపై వల్లభనేని వంశీ పుట్టి ఈ నేలను అపవిత్రం చేశారన్నారు. గత 10 సంవత్సరాల నుంచి గన్నవరంలో మట్టిని అక్రమంగా తరలించారని దుయ్యబట్టారు.

తెలుగుదేశం ప్రభుత్వం గన్నవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తే వంశీ దాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సభ్య సమాజం తల దించుకునేలా వంశీ ప్రవర్తన ఉంటుందని, వంశీలో ఏం చూసి జగన్ పార్టీలోకి తీసుకున్నాడో తెలియదన్నారు. నేడు ప్రజలు జగన్ కు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. చంద్రబాబు హోదా పోగొట్టడానికి రాజీ పడమంటే నేను రాజీ పడలేదని తెలిపారు. తనకు క్యారెక్టర్ ముఖ్యమని చెప్పానని, జగన్ ఇలాంటి విష సంస్కృతిని ప్రోత్సహిస్తారన్నారు. 2014, 2019లో పోటీ చేసిన డాక్టర్ రామచంద్ర గానీ, తాను గానీ ఎప్పుడూ బూతులు మాట్లాడలేదన్నారు. తాము పోటీ చేసినప్పుడు ఎలాంటి అక్రమాలు జరగలేదని పేర్కొన్నారు. తనపై అనేక నిరాధార నిందలు మోపారని, గన్నవరంలో 400 మంది వైసీపీ నాయకుల మీద కేసులు పెట్టించినా అన్నీ గాలికొదిలి వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నాడన్నారు. వైసీపీలో అవమానాలు మోయలేక తాను పార్టీ మారినట్లు చెప్పారు. చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా తీసేయాలనే వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నాడని తెలిపారు.

ఆయనకు రౌడీలంటే ఇష్టమని, వల్లభనేని వంశీ కూడా ఒక రౌడీ కాబట్టి అతడిని జగన్ తన పార్టీలోకి చేర్చుకున్నాడని విమర్శించారు. వంశీ అక్రమ లే అవుట్లతో కామన్ సైట్లన్నీ అన్యాక్రాంతం చేశాడని ఆరోపించారు. విజయవాడ రూరల్ మండలంలో రోడ్లకు ఆనుకొని ఉన్న భూములను కార్పొరేషన్ లో లేకుండా చేశారని, రూరల్ మండలంలో ఉన్న 9 గ్రామాల్లో ఒక్క లే అవుట్ లో కూడా కామన్ సైట్ వాడుకోలేని పరిస్థితి తీసుకొచ్చి అన్ని కబ్జాలు చేశారని మండిపడ్డారు.

బ్రహ్మానంద చెరువు, పోలవరం మట్టిని అమ్ముకున్న పాపం ఊరికే పోదని, అది శాపంలా వెంటాడుతుందని వంశీకి నేను పలుమార్లు చెప్పానని గుర్తు చేశారు. పోలవరం మట్టిని తవ్వడం వల్లనే అంబాపురం వద్ద ఇటీవల బుడమేరు పొంగి విజయవాడను ముంచాయన్నారు. ఎయిర్ పోర్టు భూముల్లో కూడా వంశీ అవినీతికి పాల్పడ్డారన్నారు. వైసీపీ నాయకుడైన తోట వెంకయ్య అనే డాక్యుమెంట్ రైటర్ ను అడ్డం పెట్టుకొని అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. పదేళ్లుగా ఎమ్మార్వోలుగా పనిచేసిన వారిమీద ప్రభుత్వం విచారణ చేయాల్సిందిగా కోరారు. ఈ మేరకు తాను ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబును కోరుతానన్నారు.

మాధురి, పాత ఎమ్మార్వో నరసింహులు ఇద్దరు కలిసి ట్యాంపరింగ్ చేయని రికార్డులు లేవన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నపుడు వంశీ కోసం పనిచేసిన వారి మీద వంశీ అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. నరసయ్య ఇంటిపై దాడి చేసిన మాట వాస్తవం కాదా? రంగబాబు కాళ్లు విరగ్గొట్టిన మాట వాస్తవం కాదా? అని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ప్రశ్నించారు.అక్రమ కేసులు బనాయించే సంస్కృతి వైసీపీ పార్టీది: ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ

అక్రమ కేసులు బనాయించే సంస్కృతి వైసీపీ పార్టీది అని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ వ్యాఖ్యానించారు. ఇవాళ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తే కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుందని వైసీపీ నాయకులంటున్నారని, అక్రమ అరెస్టులకు, కక్ష సాధింపుల విషయంలో వైసీపీ నాయకులకు సాటి ఎవరూ లేరన్నారు. చంద్రబాబు, కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడుపై అక్రమ కేసులు బనాయించి అధికార దుర్వినియోగం చేసిన పార్టీ వైసీపీ అని మండిపడ్డారు. 2023 లో గన్నవరం టీడీపీ ఆఫీసులో సమావేశం జరుగుతుంటే వంశీ నాయకత్వంలోని అల్లరి మూకలు పార్టీ ఆఫీసుపై దాడి చేశారన్నారు. ఆ సమయంలో కార్లు తగలబెట్టి, కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం చేస్తే సత్యవర్ధన్ ఫిర్యాదు చేస్తే నాటి వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. పైగా ధ్వంసం చేసింది తెలుగుదేశం పార్టీ ఆఫీసునయితే... కేసులు పెట్టిందేమో తెలుగుదేశం పార్టీ నాయకులూ, కార్యకర్తల పైన ఇంత కన్నా అన్యాయమేంటని ప్రశ్నించారు. ఆడవారిపై కూడా కేసులు బనాయించి నిర్బంధంలో ఉంచిన దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమన్నారు. ఆఫీసులో పని చేసే షెడ్యూల్ కులానికి చెందిన సత్యవర్ధన్ దాడిపై ఫిర్యాదు చేస్తే ఆ కంప్లైంట్ ని బలహీనపరిచేందుకు అతన్ని కిడ్నాప్ చేసి బెదిరించి సాక్ష్యాలను తయారు మారు చేసేందుకు ప్రయత్నించారన్నారు. కిడ్నాప్ పై సత్యవర్ధన్ కుటుంబ సభ్యులు చేసిన కంప్లైంట్ కి వంశీని పోలీసులు అరెస్ట్ చేసారన్నారు. దళితుల్ని కిడ్నాప్ చేసి బెదిరించి, లొంగదీసుకుని కేసుని తారుమారు చేయాలని చూసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఐపీసీ సెక్షన్ 506 ప్రకారం సాక్షుల్ని బెదిరించడం తీవ్రమైన నేరమని, అక్రమ కేసులని మాట్లాడుతున్న వైసీపీ నాయకులు వారిని మించిన అక్రమార్కులు ఎవరూ లేరన్న వాస్తవాన్ని తెలుసుకోవాలన్నారు. గన్నవరం నియోజకవర్గంలో వంశీ దుర్మార్గాలకు అంతే లేదన్నారు. పోలవరం కాల్వపై లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వేశారని దుయ్యబట్టారు. బ్రహ్మలింగం చెరువులోని మట్టిని తవ్వేసి అమ్ముకుని, ఎయిర్ పోర్టు భూముల్ని కూడా వదలకుండా తవ్వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ పట్టాలిచ్చి ప్రజలని మోసం చేసిన దుర్మార్గుడు వంశీ అని అన్నారు. వంశీ హయాంలో గన్నవరంలో 4వేల కోట్ల దోపిడీ జరిగిందని ఆరోపించారు. వంశీ చేసిన దుర్మార్గాలు, అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరు చట్టం ముందు సమానమేనని, చేసిన తప్పులకు చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. వైసీపీ నాయకులు అక్రమ అరెస్టులని మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. లోకేశ్ ప్రజాస్వామ్య పద్ధతిలో పాదయాత్ర చేస్తుంటే అడుగడుగునా ఆటంకాలు సృష్టించి తనపై, కొల్లు రవీంద్ర, యార్లగడ్డ వెంకటరావులపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. అక్రమ కేసులు పెట్టే సంస్కృతి వైసీపీదే అని కొనకళ్ల నారాయణ దుయ్యబట్టారు.

# వంశీ అరెస్ట్..

- మొదటి పేజీ తరువాయి
రెడ్ విత్ 3(5) కింద కేసు నమోదు చేశారు. మొత్తం 7 సెక్షన్ల కింద కేసు నమోదయింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి జరిగింది. ఈ దాడిపై పార్టీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవలే ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో ఆయన హాజరై ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. రెండు రోజుల క్రితం వల్లభనేని వంశీకి చెందిన అనుచరులు సత్యవర్ధన్ ను కోర్టుకు కారులో తీసుకొచ్చారు. అనంతరం కోర్టు నుంచి నేరుగా వెళ్లి వంశీని సత్యవర్ధన్ కలిశారు. ఆ తర్వాత సత్యవర్ధన్ ను వంశీ విశాఖకు పంపించారు.ఈ క్రమంలో సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి, బెదిరించారని ఆయన బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో,

సత్యవర్ధన్ ను పోలీసులు విచారించగా... కేసు విత్ డ్రా చేసుకోవాలని తనను కిడ్నాప్ చేసి బెదిరించారని తెలిపారు. ఈ క్రమంలో వల్లభనేని వంశీ ఆయన అనుచరులపై పటమట పోలీసులు కేసు నమోదు చేశారు.

## వల్లభనేని వంశీని ఎందుకు అరెస్టు చేశారో అర్థం కావడం లేదు

- మొదటి పేజీ తరువాయి
పార్టీ కార్యాలయంపై దాడి కేసులో కూడా ముద్దాయిగా ఉన్నారని తెలిపారు. ఆ కేసులో ఆయన కోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్ట్ చేసే అవకాశం లేదని భావించామని ఆయన పేర్కొన్నారు.వల్లభనేని వంశీ అరెస్టుపై వినతిపత్రం ఇచ్చేందుకు డీజీపీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడారు. వంశీని ఎందుకు అరెస్టు చేశారో సరైన కారణం చెప్పలేదని అన్నారు. కుట్రపూరితంగా, అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. తప్పుడు కేసు పెట్టి ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వంశీ టీడీపీ నుండి వైసీపీలోకి రావడంతో చంద్రబాబు, లోకేశ్ కక్ష కట్టారని ఆరోపించారు. ఇది తప్పుడు కేసు అని అందరికీ అర్థమవుతోందని అన్నారు. వంశీని కలిసేందుకు ఆయన భార్య వచ్చినా అనేక ఆంక్షలు పెట్టారని ఆరోపించారు. దీనిపై డీజీపీకి వినతిపత్రం ఇచ్చేందుకు అపాయింట్‌మెంట్ తీసుకున్నామని, కానీ తాము వచ్చాక ఆయన కార్యాలయం నుండి వెళ్లిపోయారని అన్నారు. తమ వినతి పత్రాన్ని ఎవరూ తీసుకోలేదని ఆరోపించారు. వినతి పత్రం తీసుకోకపోవడమేమిటో అర్థం కావడం లేదని వాపోయారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన బాధ్యత డీజీపీపై ఉందని ఆయన అన్నారు. తమ వినతి పత్రాన్ని తీసుకోవడానికి ఎవరైనా వస్తారా? లేక తామే మళ్లీ వచ్చి కలవాలా? అనే విషయం తెలియాల్సి ఉందని అన్నారు.

# ఏపీలో మనిషికి సోకిన బర్డ్ ఫ్లూ

- మొదటి పేజీ తరువాయి
వారిని ప్రత్యేకంగా పరీక్షిస్తున్నారు. శాంపుల్స్ సేకరించి ల్యాబ్ కు పంపిస్తున్నారు. ఏపీలో మనుషుల్లో బర్డ్ ఫ్లూ వైరస్ కు సంబంధించి తొలి కేసు నమోదైందని అధికారులు చెప్పారు.

ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలో బర్డ్ ఫ్లూ వైరస్ తీవ్రత ఎక్కువగా ఉంది. కానూరులో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లు ఇప్పటికే నిర్ధారణ కాగా, ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 50 లక్షల పైచిలుకు కోళ్లు ఈ వైరస్ తో చనిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. కొంతకాలం పాటు చికెన్ కు దూరంగా ఉండాలని వైద్య శాఖ అధికారులు ప్రజలకు సూచించారు. అధికారుల హెచ్చరికలు, సోషల్ మీడియాలో ప్రచారం కారణంగా చికెన్ కొనుగోళ్లు తగ్గడంతో తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు పడిపోయాయి.

## వల్లభనేని వంశీ లాంటి మరో నాలుగు మృగాలను కూడా అరెస్ట్ చేయాలి

- మొదటి పేజీ తరువాయి
ప్రస్తుతం పోలీసుల వాహన శ్రేణి నందిగామ వరకు వచ్చింది. మరో అరగంటలో వీరు విజయవాడకు చేరుకుంటారు. వంశీ అరెస్ట్ నేపథ్యంలో గన్నవరంలో భద్రత కట్టుదిట్టం చేశారు. పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. మరోవైపు, వంశీ అరెస్ట్ అంశంపై టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వంశీ మనిషి కాదని, ఆయన ఒక మృగమని అన్నారు. వంశీ వాడిన భాషకు ఫ్యాక్షన్ ఏరియాలో అయితే చంపేసేవారని... ఇక్కడ కాబట్టి బతికిపోయాడని చెప్పారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే వ్యక్తి వంశీ అని అన్నారు. పోలీసులు అరెస్ట్ చేసేందుకు వెళ్లిన సమయంలో కూడా వంశీ డ్రామాలు ఆడాడని... డ్రెస్ మార్చుకుంటానని లోపలకు వెళ్లి ఫోన్లు చేసి, అల్లర్లకు పాల్పడాలని అనుచరులకు చెప్పాడని సోమిరెడ్డి మండిపడ్డారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేశారని, కార్లు తగులబెట్టారని, మనుషులను చంపేందుకు కూడా యత్నించారని అన్నారు. కేసు పెట్టిన కంప్యూటర్ ఆపరేటర్ ని భయపెట్టాడని చెప్పారు. వంశీ బతుకు ఇప్పుడు బయటపడిందని అన్నారు. ఇలాంటి వారిని శిక్షిస్తేనే సమాజానికి మంచిదని అన్నారు. వంశీతో పాటు మరో నాలుగు మృగాలను కూడా అరెస్ట్ చేయాలని చెప్పారు.

# విద్యార్థులతో పవన్ కల్యాణ్ సెల్ఫీ..

- మొదటి పేజీ తరువాయి
సందర్శించా రు. అక్కడ పలువురు విద్యార్థులు, స్థానికులతో ఆయన సెల్ఫీ దిగారు. దీంతో వారు కేరింతలు కొడుతూ ఆనందం వ్యక్తం చేశారు.

ఇందుకు సంబంధించిన వీడియోను జనసేన పార్టీ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్ అవుతోంది.

కాగా, జనసేనాని ఉదయం తంజావూరులోని స్వామిమలై ఆలయంలో పూజలు చేశారు. ఆయన వెంట కుమారుడు అకీరానందన్ కూడా ఉన్నారు.

## హైదరాబాద్‌లో అనుమతులు లేని హోర్డింగులను తొలగిస్తున్న హైడ్రా

- మొదటి పేజీ తరువాయి
అడ్డుకోవడంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తోన్న ఈ సంస్థ, నగరంలో అక్రమంగా వెలిసిన హోర్డింగుల తొలగింపునకు నడుం బిగించింది.

హైదరాబాద్ శివారు ప్రాంతాలైన శంషాబాద్, కొత్వాల్‌గూడ, నార్సింగి, తొండుపల్లి, గొల్లపల్లి రోడ్డు, తెల్లాపూర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటివరకు 53 భారీ హోర్డింగులను హైడ్రా సిబ్బంది తొలగించింది. ఈ సందర్భంగా యాడ్ ఏజెన్సీల ప్రతినిధులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశమై, అనుమతులు లేని హోర్డింగులను తొలగిస్తామని స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా, మేడ్చల్ జిల్లాలోని కోమటికుంట చెరువులో చేపట్టిన అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది కూల్చివేసింది.

# టీడీపీ ఎమ్మెల్యే చింతమనేనిపై హత్యాయత్నం

- మొదటి పేజీ తరువాయి
పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే... రాత్రి వట్లూరులోని ఓ వివాహానికి హాజరై తిరిగి వెళ్తున్న చింతమనేని వాహనానికి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి తన వాహనాన్ని అడ్డు పెట్టారు. వాహనం పక్కకు తీయాలని చింతమనేని వారిని కోరారు. ఈ క్రమంలో అక్కడ వాగ్వాదం చోటుచేసుకుంది.

పక్కా పథకం ప్రకారమే ప్రభాకర్ తో వాగ్వాదానికి దిగారని... ఆయన డ్రైవర్, గన్ మెన్ పై వైసీపీ అల్లరిమూకలు ఐరన్ రాడ్ తో దాడికి యత్నించాయని టీడీపీ నేతలు చెప్పారు. గన్ మెన్ నుంచి గన్ లాక్కుని కాల్పులు జరిపేందుకు యత్నించారని తెలిపారు. అయితే చింతమనేని వ్యక్తిగత సిబ్బంది సమర్థవంతంగా ఎదుర్కోవడంతో దాడికి పాల్పడిన వారు అక్కడి నుంచి పరారయ్యారని చెప్పారు.

పెన్ పవర్ ప్రకాశం



# పర్యాటక శాఖ ద్వారా తిరుమల శ్రీ వారి దర్శనం

## టూరిజం చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ వినతికి స్పందించిన ముఖ్యమంత్రి

స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 13

ఆంధ్రప్రదేశ్ వెలగపూడి సచివాలయంలో జరిగిన పర్యాటక శాఖ సమీక్షా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శన సౌకర్యాల విషయమై ముఖ్యమైన చర్చ జరిగింది. గత కాలంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన ప్యాకేజీలను అందించడం జరిగేది. అయితే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు మరియు అవకతవకల కారణంగా ఈ సదుపాయాన్ని రద్దు చేయవలసి వచ్చింది. దీని వలన పర్యాటక శాఖకు గణనీయమైన ఆదాయ నష్టం వాటిల్లింది. ఈ పరిస్థితిని సమీక్షించిన ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి వారు ఈ విషయంపై సానుకూలంగా స్పందించి, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)తో సమన్వయం చేసుకొని దర్శన ప్యాకేజీలను పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంతో భక్తులకు మరింత సులభంగా శ్రీవారి దర్శనం లభించడమే కాకుండా, పర్యాటక శాఖకు కూడా అదనపు ఆదాయం లభించనుంది. దీనివల్ల రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి ఊతం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా:

- ప్రత్యేక దర్శన ప్యాకేజీల ప్రణాళిక రూపకల్పన
- భక్తుల సౌకర్యార్థం అదనపు సేవల కల్పన
- పారదర్శక నిర్వహణ విధానాల అమలు
- ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ ఏర్పాటు
- భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రవాణా సదుపాయాల కల్పన వంటి అంశాలపై దృష్టి సారించనున్నట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

"భక్తుల సౌకర్యం, పర్యాటక శాఖ అభివృద్ధి రెండింటినీ సమానంగా పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నాం. త్వరలోనే ఈ సేవలు భక్తులకు అందుబాటులోకి వస్తాయి" అని డాక్టర్ నూకసాని బాలాజీ తెలిపారు.

## టెండర్లు పిలువకపోవడంతో నిలిచిన

# మంచినీటి ట్యాంకర్లు



కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 13

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని శివారు కాలనీ ప్రాంతాలకు అందించే మంచినీటి సరఫరా వాహనాలు టెండర్లు పిలువకపోవడంతో ట్యాంకర్లు ప్రజారోగ్య శాఖ కార్యాలయంలో నిలిచిపోయాయి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆమోదంతో 40 లక్షల రూపాయలు వరకు ఒంగోలు నగరపాల సంస్థ కార్యాలయం నందు టెండర్లు పిలిచి వాటి ద్వారా నగరంలోని ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు ట్యాంకర్లు పంపిస్తుంటారు. 40 రోజుల నుంచి 50 రోజులపాటు 40 లక్షల రూపాయలు బడ్జెట్ నిధులు ట్యాంకర్లు సరిపోయే విధంగా టెండర్లు పిలుస్తున్నారు.పాత టెండర్ల ప్రక్రియ అయిపోయి రెండురోజులు గడుస్తున్నా అధికారులు నూతన టెండర్లు పిలవక పోవటంతో మంచినీటి ట్యాంకర్లు నిలిచిపోయాయి. నగరంలోని శివారు కాలనీల ప్రజలకు గత రెండు రోజులుగా నీరు అందించలేని పరిస్థితి ఏర్పడింది. అత్యవసర సమయాల్లో ఎవరికైనా నీరు అవసరమైతే వారికి అందించే విధంగా రెండు రోజుల నుంచి చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ ఆమోదంతో గురువారం సాయంత్రం నుండి ట్యాంకర్లు విడుదల చేసే అవకాశం ఉందని డి ఈ అనిల్ కుమార్ తెలిపారు.





# సహకార ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 13

2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరము గా ప్రకటించినందున ప్రకాశం జిల్లా లో సహకార ఉద్యమాన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకుపోవడానికి విభిన్న కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు సమావేశ మందిరంలో జరిగినది. సమావేశం ఆవశ్యకతను జిల్లా సహకార అధికారి బి. శ్రీనివాసరెడ్డి వివరించారు. ఫిబ్రవరి నెల నుండి డిసెంబర్-2025 చివరి వరకూ జిల్లా కేంద్ర సహకార కేంద్ర బ్యాంకు జిల్లా మహిళా సమాఖ్య సహకార సంఘాలు గొర్రెల పెంపకందార్ల సహకార సంఘాలు, జిల్లా మార్కెటింగు సహకార సంఘాలు మొదలగు అన్ని సహకార సంఘాలు సెమినార్లు ప్రదర్శనలు, శిక్షణా తరగతులు మొదలగు కార్యక్రమాలు నిర్వహించి సహకార ఉద్యమాన్ని బలంగా ప్రజల్లోకితీసుకు వెళ్లాలని సంఘాలు మరింతగా సేవలు అందించాలని కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ప్రస్తుత జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పదక సంచాలకులు అయిన జిల్లా రెవిన్యూ అధికారి ఓబులేసు, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు పి.డి.సి. సి. బ్యాంక్ సీఈఓ ప్రత్యూష, నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తుప్పు పట్టుతున్న 'నేను బడికి వస్తాను' పథకం 218 సైకిళ్ళు


**2017 -2019 సంవత్సరాలలో కొమరోలు మండలానికి సరఫరా అయిన నేను బడికి వస్తాను పథకం సైకిళ్లు.**

**పాఠశాలకు పంపిణీ చేయగా మిగిలిన 218 సైకిళ్ళు.**

**గత ఆరేడు ఏళ్లుగా తాళం వేసిన తరగతి గదిలో నిల్వ ఉంటున్న సైకిళ్ళు.**

**పట్టించుకోని అధికారులు ,నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు**

కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 13.



2014 -19 మధ్య కాలంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న బాలికల సౌకర్యార్థం నేను బడికి వస్తాను అనే పథకం ప్రవేశపెట్టి కొమరోలు మండలానికి సరఫరా చేసిన 586 సైకిలలో 218 సైకిళ్ళు పంపిణీకి నోచుకోక గత ఆరేడు సంవత్సరాలుగా తాళం వేసిన తరగతి గదిలో బంధించబడి తుప్పు పడుతున్న సంఘటన వెలుగు చూసింది. 2014 -19 మధ్యకాలంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో బాలికల డ్రాప్ ఔట్స్ ను తగ్గించడంతోపాటు బాలికలకు చదువు పట్ల ఉత్సాహం చూపించాలని ఆశయంతో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేను బడికి వస్తాను అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. సదరు పథకం ద్వారా ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు సౌకర్యం కల్పించేందుకు సైకిళ్లను తయారు చేయించి మండలాలకు సరఫరా చేశారు. అందులో భాగంగా కొమరోలు మండలంలోని 10 ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికల కోసం 586 సైకిళ్లను మండల విద్యాశాఖ కార్యాలయానికి సరఫరా చేసింది. .2017- 18 విద్యా సంవత్సరం లో 169 సైకిల్లు ,2018 19 విద్యా సంవత్సరంలో 417 సైకిళ్లను సరఫరా చేసింది . అయితే అన్ ఏయిడెడ్ పాఠశాలలకు సైకిళ్లు పంపిణీ చేసేందుకు అభ్యంతరాలు ఏర్పడడంతో విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 218 సైకిళ్లను పంపిణీ చేయకుండా మండల విద్యాశాఖ అధికారులు అప్పట్లో నిలిపివేశారు . 2017 -18 విద్యా సంవత్సరంలో సరఫరా అయిన 169 సైకిలలో 142 సైకిళ్ళు పంపిణీకి నోచుకోగా 27 సైకిళ్ళు పంపిణీకి నోసుకోలేదు .అలాగే 2018 -19 మధ్య కాలంలో సరఫరా అయిన 417 సైకిళ్లలో 326 సైకిళ్ళు పంపిణీ జరుగగా మరో 91 సైకిళ్ళు పంపిణీ జరగలేదు. దీనితో మొత్తం 218 సైకిళ్ళు పంపిణీ నోచుకోక నిరుపయోగంగా ఉంటున్నాయి. అయితే ఎం ఆర్ సి భవనంలో సైకిళ్లు నిల్వ ఉంచుటకు సౌకర్యం లేకపోవడంతో సదరుపై 218 సైకిల్ల ను కొమరోలు లోని ఒక విద్యాసంస్థ ప్రాంగణంలోని పురాతన తరగతి గదిలో నిలువ ఉంచి తాళాలు వేశారు .ఆ తరువాత సదరు సైకిల గురించి ఎవరు పట్టించుకోకపోవడంతో 218 సైకిళ్ళు నిరుపయోగంగా మారి తుప్పు పట్టి నిరుపయోగంగా మారుతున్నాయి . దీనితో మండల ప్రజలు విద్యాశాఖ అధికారులపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, సైకిళ్లు నిల్వ ఉంచిన విషయాన్ని విద్యాశాఖ అధికారులు మరిచిపోయారేమోననే సందేహాన్ని ప్రజల వ్యక్తం చేస్తున్నారు . ఒక్కొక్క సైకిల్ విలువ సాధారణంగా 3,000 రూపాయల చొప్పున లెక్కించినా దాదాపు 6 లక్షల50వేల రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతున్నదని పలువురు విమర్శిస్తున్నారు. పంపిణీకి నోచుకోని 218 సైకిళ్లను అప్పట్లోనే జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి తిప్పి పంపించి ఉంటే ఆ సైకిలను మరో పాఠశాలకు కేటాయించే అవకాశం ఉండేదని, దీనితో సైకిళ్ళు తుప్పు పట్టకుండా సద్వినియోగం అయి ఉండేవని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. సదరు 218 సైకిళ్ల మండల విద్యాశాఖ అధికారి ఆధీనంలో ఉన్నాయని సైకిళ్లు నిలువ ఉంచిన తరగతి గది తాళం చెవులు కొమరోలు ప్రధాన విద్యాశాఖ అధికారి వద్ద ఉన్నట్లుగా సైకిళ్లు నిల్వ ఉన్న విద్యా సంస్థ ప్రతినిధులు తెలిపారు. కూటమి ప్రభుత్వమైన చర్యలు తీసుకొని నిరుపయోగంగా ఉంటున్న 218 సైకిలు పూర్తిగా శిథిలమైపోక ముందే వాటికి మరమ్మతులు చేయించి పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు పంపిణీ చేసి సద్వినియోగం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అందరం కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

## రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్





**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 13**

ప్రజలు మెచ్చిన వైయస్సార్ సిపిలో వివిధ పదవులు పొందిన నాయకులు ,నేను అందరం కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.గురువారం పార్టీలో పదవులు పొందిన వారు ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మాయమాటలతో అలివికాని హమీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం మూడు నెలలోనే ప్రజలనుండి వ్యతిరేకతను మూటకట్టుకుందని,ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతారేక విధానాలను ఎండగట్టాలన్నారు.సూపర్ సిక్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం చీటర్స్ ప్రభుత్వమని,ఇప్పుడుకూడా ప్రజలు జగనన్న పాలనను గుర్తుచేసుకుంటున్నారని అన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గం వైసిపి అడ్డాఅని నియోజక వర్గంలో పార్టీ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్ళి మరింత బలపడేం దుకు పాటుపడాలన్నారు. నవరత్నాల పథకాలలోని 9 సంఖ్యను చూసి ఓర్వలేక,తొమ్మిధిని త్రిప్పి ఆరు అంకెతో పధాకాలంటు కూటమి బోల్తాపడిందని విమర్శించారు.నేను ,మీరు అందరం జగనన్న సైనికులమేనని కూటమి కుట్రలకు భయపడేదిలేదని అన్నారు.అనంతరం పదవులు పొందిన వారిని ఆయన శాలువతో సత్కరించి దిశ నిర్దేశం చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఒంగోలుమూర్తిరెడ్డి, కొప్పర్తి ఓబుల్ రెడ్డి,జానకిరఘు,సింగాప్రసాద్ యంపిపి దొంతకిరణ్ గౌడ్ , సర్పంచ్ లు తమ్మినేని సత్తిరెడ్డి ఏకుల ముసలారెడ్డి,లింగంగుంట్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి సుజాత గుడ్లూరు వైద్యశాల సందర్శన

### కాన్పులగది, ఫార్మసీ రూమ్ ల తనిఖీ





**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 13:**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (డీ.ఎం.హెచ్.ఓ) డాక్టర్ వి.సుజాత స్థానిక మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఈ సంధర్భంగా డీఎంహెచ్ఓ పీ.హెచ్.సీ లో గల పలు రికార్డులు, రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం డీఎంహెచ్ఓ వైద్యాధికారులు, అక్కడి సిబ్బందితో చర్చించి వైద్యాసేవలపై పలు సూచనలు అందించి, వైద్యం కోసం హాస్పిటల్ కు వచ్చే రోగుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలియజేశారు. మండలంలో అమలు జరుగుచున్న వివిధ ఆరోగ్య కార్యక్రమములు గురించి రివ్యూ నిర్వహించారు. తదనంతరం పీ.హెచ్.సీలో ఉన్న కాన్పుల గది, ఫార్మసీ రూమ్ లను తనిఖీచేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.రజనీ , మెడికల్ ఆఫీసర్లు పీ.మారుతీరావు, ఎల్.సాయి ప్రియాంక, సీ.హెచ్.ఓ భాస్కరరావు, హెచ్.ఈ.ఓ లు ఆరిఫ్, ప్రసాద్, పీ.హెచ్.ఎన్ వరలక్ష్మి, ఫార్మాసిస్ట్ లలిత కుమారి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆకుపాటి వెంకటేష్‌తో గొర్రె పాటి శ్రీను భేటీ



**పెన్ పవర్ , పామూరు, ఫిబ్రవరి13.**

సీనియర్ రాజకీయ నాయకులు, జనసేన నాయకులు (ఒంగోలు) గొర్రెపాటి శ్రీను పట్టణంలోని ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ క్యాంప్ కార్యాలయం నందు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ గొర్రెపాటి శ్రీను మరియు ఆకుపాటి కుటుంబాల మధ్య సన్నిహిత సంబంధాలు ఎంతో కాలం నుంచి ఉన్నట్లు తెలిపారు. ప్రతి శుభ కార్య క్రమంలో గొర్రెపాటి శ్రీను తప్పక హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

## ఆకుపాటితో ప్రకాష్ చావ్లా భేటీ



**పెన్ పవర్, పామూరు,ఫిబ్రవరి13**

ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, పట్టణ రెండవ ఎంపీటీసీ, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ను తన క్యాంపు కార్యాలయంలో కలిసిన రాష్ట్ర ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రముఖ పారిశ్రామికవేత్త, ఉపాస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత ప్రకాష్ చావ్లా. ఈ సందర్భంగా చావ్లా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉపాస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలను విస్తరించే ఆలోచనతో ఉన్నట్లు, అదే ఆలోచనను డాక్టర్ ఆకు పాటితో పంచుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ తన సహాయ సహకారాలు తప్పక గా ఉంటాయని చావ్లాకు తెలిపిన ఆకుపాటి. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

## గుత్తి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర, మాజీ ఎంఎల్‌ఏ, కదిరి, దారపనేని, బైరెడ్డి



**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి13.**

బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజా, బుజ్జమ్మ దంపతుల ఏకైక కుమారుడు అనిల్ కుమార్, కొత్తపట్నం వాస్తవ్యులు సుంకరి రాంబాబు, అంజలి దంపతుల కుమార్తె లక్ష్మి యశస్విని ల వివాహ వేడుకలు పామూరు పట్టణంలోని పువ్వాడి కన్వెన్షన్ హాలులో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు, టిడిపి నాయకులు కోటపాటి జనార్దన్ రావు,కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ల నారాయణరెడ్డి, మోపాడు తెలుగుదేశం నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లా సిపిఐ కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ, కనిగిరి బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, పామూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ యాదాల సాయి కిరణ్ , పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య,పామూరు టిడిపి నాయకులు ఉప్పలపాటి హరిబాబు, పోతురాజు వెంకటరత్నం, గద్దె శేషు, విశ్వనాధుని సత్యనారాయణ (మణికంఠ స్వామి), వెంగళ శెట్టి బాబురావు, కౌలూరి ఖాజా రహంతుల్లా, నరసింగు సాంబశివరావు, మొబీనా మౌలాలి, వాయినేని మాల్యాద్రి, కటకం శివ, ఓగూరి నరసింహారావు,యరసింగు రాయుడు ,గుత్తి వారి కుటుంబ సభ్యులు, గుత్తి బ్రదర్స్, సుంకరి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.



## జానకీ రఘుని సన్మానించిన ఎమ్మెల్యే

**పుల్లల చెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 13**

ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా ఎన్నికైన పుల్లల చెరువు మండల వైసీపీ నాయకులు కొర్లకుంట జానకీ రఘుని యర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యే తాటి పర్తి చంద్రశేఖర్ సన్మానించారు. ఈ సంధర్భంగా జానకీ రఘు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కి, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు.పార్టీ నాపై నమ్మకంతో జిల్లా పదవి ఇచ్చి బాధ్యత పెంచినందుకు,పార్టీ కోసం కష్టపడి,మండలంలో పార్టీ బలోపేతం చేయడానికి తన వంతు పని చేస్తానని ఆయన అన్నారు.మండలంలో పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన వారికి అండగా ఉంటానన్నారు.అనంతరం ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ గా ఎన్నికైన కోర్లకుంట జానకీ రఘుని పుల్లల చెరువు మండల వైసీపీ నాయకులు చాపల మడుగు సర్పంచ్ సత్తి రెడ్డి, ఎంపీటీసీ లింగంగుంట్ల రాములు,బూచేపల్లి వేంకటేశ్వర్లు,ఆరేవుల యర్రగురవయ్య,ఖాశీం వలి, యూసఫ్,బడిపాటి ఆనందరావు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్





**పొన్నలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 13**

పొన్నలూరు తహసీల్దార్ కార్యాలయాన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఒంగోలు సి హెచ్ . విజయ జ్యోతి కుమారి గురువారం నాడు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలోని అందరు వీఆర్వోలు, విలేజి సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన 152 అర్జీలలో పరిష్కరించిన 120 దరఖాస్తులకు సంబంధించిన పరిష్కారాలన్ని ఆడిట్ చేయడం జరిగింది. మిగిలిన 32 దరఖాస్తులకు సంబంధించి త్వరితగతిన పరిష్కరించేవిధంగా తగు సూచనలు ఇవ్వడమైనది. అదేవిధంగా మండలంలోని పచ్చవ బాలగోపాలపురం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని గురించి రైతులకు ఇస్తున్నటువంటి నోటీసులు, ఇతర రీసర్వే సంబంధిత రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా మ్యుటేషన్లు సంబంధిత ఫైళ్ళు ఆడిట్ చేసి, అందరు గ్రామ రెవెన్యూ అధికారులకు మరియు గ్రామ సర్వేయర్లకి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నలూరు తహసీల్దార్ వి. పుల్లారావు, డిప్యూటీ తహశీల్దార్ ఎం స్రవంతి, రీ-సర్వే డిప్యూటీ తహశీల్దార్ కె వెంకటేశ్వరరావు, మండల సర్వేయర్ కె . రమేష్ చంద్ర, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె నరసయ్య మండలంలోని సచివాలయం సిబ్బంది ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫైరింగ్‌లో తృతీయ స్థానం సాధించిన సిఐ భీమా నాయక్‌కు అభినందనల వెల్లువ




**పెన్ పవర్,పామూరు,ఫిబ్రవరి13**

కనిగిరి నియోజకవర్గం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ లక్ష్యాన్ని టార్గెట్ చేస్తే లక్ష్య చేదన జరగడం ఖాయం అని ఆయన గత చరిత్ర చెబుతుంది. గురువారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆధ్వర్యంలో చీమకుర్తిలో నిర్వహించిన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్ లో తృతీయ స్థానం సాధించి ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అభినందనలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పామూరు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు సిఐ భీమా నాయక్ కు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## పోషణ్ భీ, పఢాయి భీ కార్యక్రమంపై

# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ





**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 13:**

ప్రారంభ బాల్య సంరక్షణ మరియు విద్యపై ప్రత్యేక దృష్టి సారించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన కార్యక్రమం ఈ పోషణ్ భీ, పఢాయి భీ అని సీడీపీఓ టీ.అరుణ అన్నారు. దీనిపై అంగన్వాడీ కార్యకర్తలకు పూర్తి అవగాహన కల్పించేందుకు చేవూరు హైస్కూలులో మండలం పరిధిలో ఉన్న కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సీడీపీఓ తో పాటు మండల విద్యా అధికారి ఎం.గోవర్ధన్, హైస్కూలు ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసులు హాజరై ఈ కార్యక్రమంపై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించి, విలువైన సూచనలను అందించారు. ఎంఇఓ గోవర్ధన్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను పోషకాహార కేంద్రాలుగా మాత్రమే కాకుండా విద్యను అందించే కేంద్రాలుగా కూడా మార్చడం;ఈ కార్యక్రమ లక్ష్యం అని , దీనిని నూరుశాతం విజయవంతం చేయవలసిన బాధ్యత మీపై ఉన్నదని అన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ముఖ్యంగా ప్రీ స్కూల్ విద్యా కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించారు. మూడు సంవత్సరాలలోపు నవచేతన చిన్నారుల పోషణ సంరక్షణ గురించి సూపర్వైజర్ కె.కామేశ్వరి కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ, ప్రధానోపాధ్యాయులు, సీడీపీఓ , సూపర్వైజర్ తో పాటు అందరు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



**కొనకనమిట్ల పెన్ పవర్ ఫిబ్రవరి 13**

కొనకనమిట్ల మండలం గార్లదిన్నె పంచాయితీ పరిధిలోని వెలుగొండ డా.బిఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల నందు 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ వేంకటేశ్వర రావు గురువారం ఒక ప్రకటనలో తెలియచేశారు.4వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 5వ తరగతిలో,10 వ తరగతి పూర్తయిన విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ఎంపీసీ, బైపిసి గ్రుపులలో ఖాళీలు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశం మార్చి 6 వ తేదీ వరకు ఆన్లైన్లో నమోదు మరియు గురుకుల పాఠశాలను సందర్శించి నమోదు చేసుకునే అవకాశం ఉన్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు రుచికరమైన భోజనం,ఉచిత పుస్తకాలతో పాటు యూనిఫాం,బూట్లు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ గురుకుల పాఠశాల నందు ఉత్తమ విద్యతో పాటు క్రీడలలో రాణించేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నాగంపల్లి ఎంపీపీ స్కూల్ తనిఖీ చేసిన ఎంపిడిఓ



**కొనకనమిట్ల పెన్ పవర్ ఫిబ్రవరి 13**

కొనకొనమిట్ల మండలం నాగంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం మండల అభివృద్ధి అధికారి ఈశ్వరమ్మ అకస్మిక తనిఖీ చేశారు.ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థుల హాజరు పట్టిక,పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం మెనూ పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలు, భోజన వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర

**పెద్ద దోర్నాల పెన్ పవర్, ఫిబ్రవరి 13**

మార్కాపురం పట్టణంలోని శ్రీ శ్రీనివాస కల్యాణమండపం లో జరిగిన దోర్నాల మండలం చింతలఅగ్రహారం వైయస్సార్సీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ దుగ్గెంపూడి వెంకట నారాయణరెడ్డి కుమార్తె వివాహ వేడుక లో యర్రగొండపాలెం శాసనసభ్యులు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని నూతన వదూవరులని అశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో దోర్నాల మండల వైయస్సార్సీపీ కన్వీనర్ గంట వెంకటరమణా రెడ్డి, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, అల్లు రాంభూపాల్ రెడ్డి మాజీ ఎంపిటిసి రావిక్రింది రామారావు, సురేష్ చిట్టె వెంకటరశ్వర రెడ్డి సర్పంచ్ పిక్కిలి కోటిలింగం చంద్రకాంత్ నాయక్ దండ ముసలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# డ్వామా పిడి ఆకస్మిక తనిఖీ



**పుల్లల చెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 13**

పుల్లల చెరువు మండలానికి ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన గోకులాల షెడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు ఎన్ఆర్ఆజీఎస్ సిబ్బంది చర్యలు చేపట్టాలని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసఫ్ కుమార్ ఆదేశించారు. గురువారం పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఆజీఎస్ మండల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి, ఉపాధి హామీ పనులలో ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మండలంలో ఉన్న ప్రతీ జాబ్ కార్డుకు వంద పనిదినాలు సరిపడ పనులు కల్పించి ఉపాధి హామీ పై కూలీలకు పనుల పై అవగాహన కల్పించి ప్రతీ ఒక్కరు పనికి వెళ్ళే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు చూడాలని కోరారు.ఉపాధి కూలీలకు వేతనాలు 300 వందలు తగ్గకుండా చెల్లించాలని ఆయన అన్నారు. చెరువులు, కుంటలు, పంటకాలువలు, ఫారంపండ్లు,కొండవాలు కందకాలు, పనులు గుర్తించి అంచన విలువలను వేయాలని అన్నారు.రైతులకు పండ్ల మొక్కలు, రోడ్డుకు ఇరు వైపుల నటించాలని చూసీచించారు.పుల్లల చెరువు మండలంలో 25 షెడ్లు గోకులాల కింద మంజూరైనట్టు చెప్పారు. మండలానికి ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం అమృత సరోవర్ పథకంలో భాగంగా అన్ని పంచాయతీలలో గ్రామాలకు దగ్గరలో ఉన్న చెరువులను అభివృద్ధి చేసుకోవాలని పీడీ తెలిపారు. మండలంలో ఉపాధి పనులను పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు మండల ఈ వార్డీ యలక శ్రీనివాస్,ఎన్ఆర్ఆజీఎస్ ఏపీడీ నిర్మల దేవీ,ఈసి లక్ష్మా నాయక్ టెక్నికల్ అసిసెంట్లు, సీ ఓలు,పీల్డ్ అసిసెంట్లు పాలొన్నారు.


# ప్రతి బుల్లెట్ లక్ష్యాన్ని ఛేదించాలి

### - జిల్లా ఎస్పీ దామోదర్ - చీమకుర్తి ఫైరింగ్ రేంజ్ ప్రాక్టీసులో స్వయంగా పాల్గొన్న ప్రకాశం జిల్లా ఎస్పీ



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 13**

ఫైరింగ్ సాధన ప్రక్రియలో భాగంగా చీమకుర్తి నందు గల జిల్లా ఫైరింగ్ రేంజ్ లో పోలీసు అధికారులకు నిర్వహించిన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్ ను గురువారం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ సందర్శించి అక్కడ చేస్తున్న ఫైరింగ్ ప్రక్రియ గూర్చి అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేసే అధికారులలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు.ఈ ఫైరింగ్ లో ప్రతి అధికారి పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఫైరింగ్ రేంజ్ నందు క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుందని, కావున ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ జాగ్రత్తగా, ఏకాగ్రతతో చెయ్యాలని, ప్రతి ఒక్క బుల్లెట్ టార్గెట్ వైపే బుల్స్ ఐ పడే విధంగా తర్ఫీదు పొందాలన్నారు. కొత్తగా వచ్చిన ఆయుధాల గురించి పూర్తి స్థాయిలో తర్ఫీదు పొంది అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమని, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డీఎస్పీలు లక్ష్మి నారాయణ, నాగరాజు, సాయి ఈశ్వర్ యశ్వంత్, కె.శ్రీనివాసరావు, సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



## కార్యకర్తను పరామర్శించి రూ.20000/- ఆర్థిక సహాయం చేసిన వైసీపీ ఇంచార్జి దద్దాల





**పెన్ పవర్,పామూరు,ఫిబ్రవరి13.**

పామూరు పట్టణానికి చెందిన వైసీపీ కార్యకర్త షైక్ రసూల్ కిడ్నీ మరియు లివర్ సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొని గురువారం వారి ఇంటికి వెళ్లి అతనిని పరామర్శించి జరూ. 20000/- ఆర్థిక సహాయం చేసి మంచి మనస్సు చాటుకున్న కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ సందర్భంగా ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితుల గురించి అతని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి, వైస్ సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ షైక్ చాంద్ బాషా,మైనారిటీ సెల్ అధ్యక్షులు షైక్ గయాజ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ శ్రీనివాసులు,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమల్ల రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, షైక్ కాలేషా, ఆవుల భాస్కర్ రెడ్డి,మడతల వెంకటేశ్వర రెడ్డి,మద్దెల హరీష్, ఎలిక అచ్చయ్య,షైక్ రసూల్,మద్దెల నవీన్,చింతలపూడి మల్లికార్జున రెడ్డి, సిటీజన్ నాయబ్ రసూల్,మితికాల వెంకట్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చినగురవయ్య అకాలమరణం బాధాకరం

### మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు



**పెన్ పవర్, పామూరు,ఫిబ్రవరి13**

సిఎస్ పురం (పామూరు) మండలంలోని డిజిపేట పంచాయతీ కిష్టంనాయునిపల్లె గ్రామానికి చెందిన మండల తెలుగురైతు అధ్యక్షుడు తులాబందుల చినగురవయ్య అకాలమరణం బాధాకరమని కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు అన్నారు. గురువారం చినగురవయ్య పార్ధీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా కదిరి మాట్లాడుతూ రాజకీయంగా తనవెన్నంటి ఉండి సలహాలు సూచనలు చేసి ఎమ్మెల్యేగా తనవిజయానికి కృషిచేశారని కొనియాడారు. అదేవిధంగా మండలంలోని శీలంవారిపల్లె గ్రామానికి చెందిన శానంరవణయ్య, ఆనికాళ్ళపల్లె గ్రామానికి చెందిన కామిరెడ్డి చినవెంకటరెడ్డి అకాల మరణం చెందగా వారి భౌతికాయలను సందర్శించి నివాళులర్పించి వారి కుటుంవసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు.

# విశ్రాంత ఉద్యోగి ఇంటిలో చోరీ



క్రైం రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 13

రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి ఇంట్లో అర్ధరాత్రి తలుపులు పగలగొట్టి బీరువా లోని బంగారు ఆభరణాలను వెండి ఆభరణాలు నగదును దొంగలించిన సంఘటన బుధవారం రాత్రి ఒంగోలు నగరంలోని కర్నూల్ రోడ్ లో గల ఆంధ్ర కేసరి నగర్ లో చోటుచేసుకుంది. రిటైర్డ్ ఉద్యోగి పాండురంగారావు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని సంవత్సరాలుగా ఆంధ్రకేసరి నగర్లో నివాసం ఏర్పాటు చేసుకుని ఇక్కడే ఉంటున్నామని, తన భార్య అనారోగ్య సమస్యలు ఉండటంతో మార్కాపురంలో వైద్యం చేయించుకుంటూ కుంటున్నామని తెలిపారు. ఈ నెల ఒంగోలులో బంధువుల వివాహంతో పాటు రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం లో పాల్గొని తొమ్మిదో తేదీ రాత్రి ఇక్కడే నివాసం ఉండి పదో తేదీ మార్కాపురం వెళ్లానని తెలిపారు. ప్రతిరోజు ఇంటి పనిమనిషి వచ్చి ఇల్లు ఊడ్చి ముగ్గు వేసి వెళ్తుందని ఉదయం పూట రోజు లాగానే గురువారం ఉదయం వచ్చి పనిమనిషి చూడగా తలుపులు తాళాలు పగలగొట్టి తలుపులు తీసి ఉండటంతో తనకు ఫోన్ చేసిందని సమాచారం అందుకున్న మేము మార్కాపురం నుంచి ఒంగోలు వచ్చి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశామని అన్నారు. తాలూకా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పగలగొట్టిన తలుపులను పరిశీలించారు. బీరువా తలుపులు పగలగొట్టి అందులో ఉన్న 20 సవర్లు బంగారు ఆభరణాలు, 50వేల రూపాయలు నగదు, వెండి వస్తువులు దొంగలు అపహరించినట్లు వివరాలు సేకరించారు. తాలూకా సి ఐ అజయ్ కుమార్ క్లూస్ టీం తో పాటు డాగ్స్ ను కూడా తీసుకొచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనపై తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## నేర సమీక్షా సమావేశం..

# పోలీసులకు ఎస్పీ దిశా నిర్దేశం





స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 13

జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో గురువారం ఎస్పీ దామోదర్ జిల్లా పోలీసు కార్యాలయంలో నేరసమీక్షా సమావేశమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ ఏ.ఆర్

దామోదర్ ముఖ్యంగా పాత పెండింగ్ గ్రేవ్ %ఇ% నాన్ గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, సాధారణ మరణాలు,పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్స్, ఎన్ఫోర్స్మెంట్, ఇతర కేసులతో పాటు డిపిఓలో వివిధ పెండింగ్ రిప్లయ్స్ సమీక్షించారు.



పోలీస్ స్టేషన్ల వారీగా పాత పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి, ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలన్నారు. కేసులకు సంభందించిన అన్ని వివరాలను సిసిటిఎన్ఎస్ లో పొందుపర్చాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ ద్వారా రోడ్డు ప్రమాద డేటాను విశ్లేషించి, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని, వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చేయాలని తెలియజేశారు. జిల్లాలో గుర్తుతెలియని మృతదేహాలు, కారణం తెలియని మరణం కేసులు, అనుమానాస్పద మృతి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా కేసుల్లో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తిస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ఎన్ బి డబ్ల్యూ వారెంట్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలని, వారెంట్ లు సంబంధిత వ్యక్తులకు సర్వ్ చేసి గౌరవ కోర్టుల ముందు హాజరయ్యేలా చూడాలని, కోర్టులు జారీ చేసిన ఎన్ బి డబ్ల్యూస్ లో ఎన్ని పెండింగ్లో ఉన్నాయో జాబితా రూపొందించి ప్రత్యేకంగా టీమ్స్ ఏర్పాటుచేసి త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని ఆదేశించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా గ్రామసందర్శన చేసి చెడు నడతకలిగిన వ్యక్తుల యొక్క స్థితిగతులను తనిఖీ చెయ్యాలని, పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, గ్రామాలలో ఎంట్రీ, ఎగ్జిట్ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. చీమకుర్తి ఫైరింగ్ రేంజ్ లో నిర్వహించిన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, దర్శి ఎస్సై మురళి, పామూరు సీఐ భీమా నాయక్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు లక్ష్మి నారాయణ, సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ సీఐ దేవ ప్రభాకర్, సీఐలు, పోలీస్ లీగల్ అడ్వైసర్ వేణుగోపాల్, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొనకనమిట్ల పెన్ పవర్ ఫిబ్రవరి 13

మండలంలోని చౌటపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏ.ఈ బ్రహ్మం తెలియజేశారు.విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు తదితర కరెంటు పనులు చేపట్టనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ప్రజలు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఏ.ఈ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ లక్ష్మీనరసింహ డైరీ ఫామ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 13:

కందుకూరు పట్టణం కోవూరు రోడ్ యర్రగుంటపాలెం వద్ద నిర్వాహకులు మరిపూడి మహేంద్ర ఆహ్వానం మేరకు శ్రీ లక్ష్మీనరసింహ డైరీ పామ్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా నిర్వాహకులు మర్రిపూడి మాధవ, మర్రిపూడి మహేంద్ర లు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు ప్రారంభించే డైరీ ఫామ్ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ముందుగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఘట్టమనేని హరిబాబు, సోమినేని రవీంద్ర, మర్రిపూడి శ్రీనివాసరావు, అల్లం వెంకటేశ్వర్లు, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, నాదెళ్ల వెంకట రమణయ్య, మాదాల మాల్యాద్రి, షేక్ రఫీ, ఇతర నేతలు పాల్గొన్నారు.





## ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన

# క్రింద రాజోలుపాడు ఎంపిక







పొన్నలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 13

మండలంలోని రాజ్లోలుపాడు గ్రామాన్ని ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన గా ఎంపిక చేశారని ఎంపీడీఓ పి సుజాత తెలిపారు. ఆదర్శ పంచాయతీని గురువారం నాడు సందర్శించడం జరిగినది. గ్రామ సర్పంచ్ మర్తల వెంకటేశ్వర రెడ్డి గారి అధ్యక్షతన బేస్లైన్ సర్వే గురించి, అభివృద్ధి పనుల గుర్తించు విధానం గురించి ఎస్సి కాలనీ చర్చి ప్రాంగనము లో కన్వర్జెన్స్ సమావేశం గ్రామ సభ నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమములో ఎంపీడీఓ పి సుజాత మాట్లాడుతూ పొన్నలూరు మండలంలో రాజోలుపాడు, పెద్దవెంకన్నపాలెం గ్రామపంచాయతీలు ప్రధానమంత్రి ఆదర్శ గ్రామాలుగా ఎంపిక అయినాయని ,కేవలం ఎస్సి సామాజిక వర్గానికి సంబంధించిన ఈ పథకం సామాజికంగా, ఆర్థికంగా, మంచి జీవన ప్రమాణాలతో ఎస్సీ కాలనీల ప్రజలు వుండాలని పెట్టారని చెప్పడం జరిగినది. గురువారం నాడు రాజోలుపాడులో గ్రామసభ నిర్వహిస్తున్నామని చెప్పడం జరిగింది. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకానికి సంబంధించి సవివరముగా చర్చించడం జరిగినది. 10 డొమైన్స్ లో పొందుపరిచిన 50 ఇండికేటర్ల గురించి వివరించడం జరిగినది . 10 డోమైన్స్ కి సంబంధించి కాంపొండెంట్స్ లో త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్య , ఆరోగ్యం అండ్ సంపూర్ణ పోషణ , హౌసింగ్, ఎలక్ట్రిసిటీ , అంతర్గత రోడ్లు , సోషల్ సెక్యూరిటీ, అగ్రికల్చర్, ఫైనాన్స్ ఇంక్లూషన్ ,డిజిటలైజేషన్, లైవ్లీ హుడ్ మరియు స్కిల్ డెవలప్మెంట్ సంబంధించి వివరిస్తూ ప్రస్తుత మన ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ ,అభివృద్ధి పథకాలను సమన్వయం చేసుకుంటూ సర్వే, కన్వర్జెన్స్ పనులు గుర్తించాలని సవివరముగా వివరించడం జరిగినది. సాంఘిక సంక్షేమ శాఖ నుండీ ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం లో 20 లక్షలకి సంభందించి విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ లో అంగనవాడి బాత్రూం లకి, అంతర్గత రోడ్లకి , సిసి రోడ్ల డ్రైన్లకి , సామాజిక భవనాలు, త్రాగు నీరు కి, డిజిటలైజేషన్ కి తధితర పనులకి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోని వెంటనే త్వరిత గతిన లైన్ అంచనా వేసుకొని ప్రధానమంత్రి ఆదర్శ యోజనలో పొందుపరచాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించడం జరిగింది.త్వరిత గతిన అందుబాటులో ఉన్న 20 లక్షలు మేరకు పనులు గుర్తు కోవాలని చెప్పటం జరిగినది. తధుపరి గ్రామములో పర్యటించి పరిసరాలను పర్యవేక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లి చక్రవర్తి యర్రా రెడ్డి పిల్లి రమణా రెడ్డి పంచాయతీ కార్యదర్శులు రమణమ్మ సుబ్రహ్మణ్యం , సచివాలం సిబ్బంది , ఎస్సీ కాలనీ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగినది .

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేసిన రజిని



**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 13**

చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్లో తనపై నమోదైన అక్రమ కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి విడదల రజని గురువారం హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. కాగా ఈ పిటిషన్ను హైకోర్టు నేడు విచారించింది. విచారించిన హైకోర్టు తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

# తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టండి









**చీరాల,పెన్ పవర్,ఫిబ్రవరి 13**

చీరాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ చొరవ తీసుకొని రానున్న వేసవి రోజుల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందుగానే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించడంతో వెంటన చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు కారంచేడు-కొమ్మూరు కాలువ దగ్గర చీరాలకు వస్తున్న వాటర్ పైప్‌లైన్ మరమ్మత్తులను ఆయన పరిశీలించి, తక్షణమే పనులను పూర్తి చేయాలని ఆదేశించటం జరిగింది మంచి నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకూడదని వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు దీనివల్ల ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించే అవకాశం ఉంటుంది.అలాగే, తాగునీటి సమస్యతో పాటు పారిశుధ్య పరిస్థితుల మెరుగుదలపై కూడా ఆయన ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయం. అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన చేసిన సూచన, సమర్థ ప్రభుత్వం లక్ష్యంగా పని చేయాలని కోరడం ప్రజలకు మేలుగా మారుతుంది. ఇలాంటి చర్యలు ప్రజలకు తక్షణ ప్రయోజనం కలిగించడంతో పాటు, దీర్ఘకాలికంగా కూడా తాగునీటి వృథా నివారణ, భూగర్భజల మట్టాన్ని పెంపొందించడం వంటి అంశాలపైనా మరింతగా దృష్టి పెట్టడం అవసరం అన్నారు కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు






**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 13**

ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోరాదని జిల్లా రవాణాశాఖాధికారి సంజీవ్‌కుమార్ చెప్పారు. జాతీయ రహదారి భద్రతా మసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రత పట్ల అవగాహన కల్పిస్తు ఆటో ర్యాలీని గురువారం నిర్వహించారు. ముందుగా పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ప్రయాణీకులను పరిమితికి మించి ఎక్కువగా ఎక్కించుకోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. అలాంటి వాహనాలను గుర్తించి అపరాధ రుసుము విధించటంతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్ ర ద్దు చేయడం జరుగుతుందన్నారు. ప్రయాణీకుల పట్ల డ్రైవర్లు మర్యాదగా వ్యవహరించటంతో పాటు సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరైనా సానుకూలంగా స్పందించి ప్రమాదానికి గురైన వ్యక్తులను ఆసుపత్రిలో చేర్పించాలని చెప్పారు. అలాంటి వ్యక్తులు పోలీసుల వేధింపులు ఉంటాయని భయపడాల్సిన పనిలేదని, అలాంటి వారికి ప్రభుత్వమే రూ. 5వేలు ప్రోత్సాహక బహుమతి అందజేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కేఎల్ రావు, ఆర్టీసీ డీఎం రాంబాబు, పట్టణ ఎస్ఐ రహంతుల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మూడోకంటికి తెలియకుండా

# నేరాలు చేయడంలో వంశీ దిట్ట

**అతని అరెస్ట్ తో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు : మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**- తనకు రాజకీయ భిక్ష పెట్టిన పార్టీని, ఎన్టీఆర్..చంద్రబాబు కుటుంబాలను అధికారగర్వంతో తూలనాడిన వంశీ అరెస్ట్ చట్టబద్ధంగానే జరిగింది : పుల్లారావు.**

**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 13:**

చిలకలూరిపేట:ఎప్పుడెప్పుడా అని ఇన్నాళు ప్రజలంతా ఎదురుచూసిన వల్లభనేని వంశీ అరెస్ట్ పై నేడు రాష్ట్రమంతా సంబరాలు చేసుకుంటున్నారని, ఒక క్రిమినల్ ను, నేరస్తుడిని ఇప్పటికైనా అరెస్ట్ చేశారని సంతోషంగా ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేసే సత్యవర్ధన్, కార్యాలయంపై దాడిజరిగినప్పుడు వంశీ, అతని అనుచరులపై ఫిర్యాదుచేశాడని, ఆ కేసులో అరెస్ట్ అవుతాననే భయంతో వంశీ సత్యవర్ధన్ ను బెదిరించి ఫిర్యాదు వెనక్కు తీసుకునేలా చేశాడని పుల్లారావు చెప్పారు. నిజంగా వంశీ ఏ తప్పుచేయకుంటే, ఒక సాధారణ వ్యక్తిని బెదిరించి అతనిచ్చిన ఫిర్యాదును వాపస్ తీసుకునేలా చేయాల్సిన అవసరమేంటని ప్రత్తిపాటి ప్రశ్నించారు. వంశీ అసలు మనిషా, మృగమా అని రాష్ట్రప్రజలు చర్చించుకుంటున్నారని, తనకు రాజకీయభిక్ష పెట్టిన తల్లిలాంటి పార్టీ కార్యాలయంపై దాడిచేయించాడని, ఎన్టీఆర్.. చంద్రబాబు కుటుంబాలపై అనుచిత వ్యాఖ్యలకు తెగబడ్డాడని పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వంశీ లాంటి వారు సభ్యసమాజంలో ఉండటానికే అనర్హులన్నారు. మూడోకంటికి తెలియకుండా నేరంచేయడంలో వంశీని మించినవారు రాష్ట్రంలోనే ఉండరని పుల్లారావు తెలిపారు. ఇటీవల కొందరు వైసీపీనేతలు తమ అధినాయకుడి ప్రోద్భలం ప్రోత్సాహంతో, అల్లర్లు సృష్టించాలి.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలనే దురుద్దేశంతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని పుల్లారావు తెలిపారు. 30 ఏళ్ల అధికారంలో ఉంటాము.. మీ సంగతి చూస్తామంటూ కోతలు కోస్తున్నారన్నారు. ఎందుకూ పనికిరానివారు, సమాజం వెలివేసినవారు నోటికొచ్చినట్టు మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. వైసీపీనేతల విషయంలో కూటమిప్రభుత్వం చట్టప్రకారమే వ్యవహరిస్తోందని, తప్పులు.. నేరాలు చేసిన వారు సమాజంలో తిరుగుతూ ప్రజల్ని రెచ్చగొడుతుంటూ చట్టం చూస్తూఊరుకోదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. వంశీ ఒక్కడే కాదని, ప్రజల్నివేధించి.. వారి ఆస్తులు దోచుకున్నవారు... రాష్ట్రాన్ని లూఠీ చేసినవారు... తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్ని ఇబ్బందిపెట్టారో వారందరినీ శిక్షిస్తామని లోకేశ్ గతంలో చెప్పారని, అదే ఇప్పుడు జరిగిందని పుల్లారావు స్పష్టంచేశారు. కూటమిప్రభుత్వం వంశీ లాంటి దుర్మార్గులందరి భరతం పడుతుందని ఆయన తేల్చిచెప్పారు.



## ఉలవపాడు మండలానికి చెందిన ఓగుబోయిన శ్రీకాంత్ యాదవ్ కు పీ.హెచ్.డీ డాక్టరేట్

**నేల సంతానోత్పత్తి మరియు విశ్లేషణాత్మక రసాయనశాస్త్రం పై డాక్టరేట్.**

**అభినందనలు తెలిపిన మండలవాసులు, బంధువులు.**

**ఉలవపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 13:**

ఉలవపాడు మండలం కొల్లూరుపాడు గ్రామానికి చెందిన ఓగుబోయిన శ్రీకాంత్ యాదవ్ కు నేల సంతానోత్పత్తి మరియు విశ్లేషణాత్మక రసాయనశాస్త్రం లో పీ.హెచ్.డీ డాక్టరేట్ పట్టా రావడంపై మండల వాసులు , బంధువులు అభినందనలు తెలియజేశారు. చదువుకుంటే ఎంతదూరం అయినా ఎదగవచ్చు అని కుటుంబ సభ్యులు చెప్పిన మాటలను మెదడు లోకి ఎక్కించి కోని డాక్టరేట్ పట్టా అందుకోవడంపై శ్రీకాంత్ తల్లిదండ్రులు ఓగుబోయిన యానాది, మస్తానమ్మలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాంత్ యాదవ్ ప్రాదమిక విద్య సెయింట్ జోసెఫ్ ఉలవపాడు, హైస్కూల్ విద్యాభ్యాసం ఒంగోలు, కళాశాల విద్యను గుంటూరు, అగ్రికల్చర్ డిగ్రీ అన్నామలై యూనివర్సిటీ తమిళనాడులో పూర్తి చేశారు. ఎం.ఎస్.సీ(ఏజీ) సెంట్రల్ ఆగ్రికల్చర్ యూనివర్సిటీ ఇంపాల్(మేఘాలయ)నందు పరిశోధన ద్వారా ఐఎన్ఎం యొక్క ఒక అంశముగా బిచార్ మరియు ఆమ్ల మట్టిలో టమోటా (సోలనం లైకోపెర్సికము.) ఉత్పాదకతలో దాని ప్రాముఖ్యత, నేల సంతానోత్పత్తి మరియు విశ్లేషణాత్మక రసాయన శాస్త్రం ఎంచుకొని మద్య మరియు దక్షిణ భారత దేశంలోని ఎల్.టీ.ఎఫ్.ఈ క్రింద పోటాషియం డైనిమిక్స్ మరియు వివిధ పంట వ్యవస్థల కార్బన్ సీక్వెస్టైషన్ సంభావ్యత మీద పరిశోధన జరిపి డాక్టర్ పంజాబ్ రావ్ దేష్ ముఖ్ కృషి విద్యాపీట్, అకోలా నుండి పీ.హెచ్.డీ డాక్టరేట్ పొంది ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలిచాలని పలువురు మేధావులు కొనియాడుతున్నారు.








## ముస్లిం ఉద్యోగుల అభ్యర్థనపై స్పందించిన ముఖ్యమంత్రి

చంద్రబాబుకి కృతజ్ఞతలు

రాష్ట్ర ముస్లిం అధికార ప్రతినిధి షేక్ రఫీ



**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 13**

రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం ఉద్యోగులకు ఒక గంట ముందుగా వెసులుబాటు కల్పించడం ప్రశంసాదయమని రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ నెలలో మతపరమైన కార్యక్రమాలలో పాల్గొనేందుకు వీలుగా ప్రతిరోజూ ఒక గంట ముందు కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లేందుకు ముస్లిం ఉద్యోగులను ప్రభుత్వం అనుమతించిందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయాలతో పాటు అన్ని శాఖల ముస్లిం ఉద్యోగులు మార్చి రెండవ తేదీ నుంచి 30 తేదీ వరకు విధుల నుండి గంట ముందుగానే వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ అన్ని ప్రభుత్వ శాఖల విభాగాల అధిపతులకు జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయానికి ముస్లిం సామాజిక వర్గం తరఫున షేక్ రఫీ చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా భక్తులకు శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి కుంకుమ జాకెట్లు పంపిణీ







**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 13**

కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి బుధవారం ఉదయం నుండి గురువారం ఉదయం వరకు భక్తులు లలితా సహస్రనామ పారాయణ ఏకాహం నిర్వహించారు. ఈ లలితా సహస్రనామ పారాయణ ఏకాహంలో పాల్గొన్న భక్తులకు బడేవారిపాలెం గ్రామానికి చెందిన పొడపాటి నరసింహం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అమ్మవారి కుంకుమ, జాకెట్లను అందజేశారు. ఈ పారాయణ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు నిరంతరంగా ప్రసాదాలు గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ రామకృష్ణ ధర్మపత్ని ఉషశ్రీ పంపిణీ చేశారు. వీరితోపాటు పడమటి యాదవ పాలెం నకు చెందిన కొత్తగొర్ల వసంత, కోట వెంకటేశ్వర్లు(కే.సి.ఆర్ ) తదితర భక్తులు ప్రసాదాల పంపిణీ చేశారు. రావెళ్ల ప్రసాద్ భక్తులకు మంచినీళ్ల బాటిళ్ళ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మంచిరాజు వెంకట మురళీమోహన్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## అనివేటి మండప నిర్మాణానికి వితరణ

**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 13**

గుడ్లూరి వెంకటేశ్వర రావు, ధర్మపత్ని బాల సరస్వతి శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం లో నిర్మిస్తున్న అనివేటి మండపం నిర్మాణం కొరకు రూ. 10,000 విరాళం కమిటీ సభ్యులు మంచిరాజు వెంకట మురళీ మోహన్, ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి లకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నిర్మాణ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.



# చంద్రబాబు పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆనంద్















**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 13**

ఈ నెల 15 న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటన దృష్ట్యా అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, ఎం ఎల్ ఎ ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ టి శ్రీ పూజ, ఇతర శాఖల అధికారులతో కలసి కందుకూరు పట్టణం లో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలైన టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిపాడ్, దూబగుంట మెటీరియల్ రికవరీ ఫెసిలిటి సెంటర్, దూబగుంట గ్రామం, వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణ లను అడ్వాన్స్ సెక్యూరిటీ లయెజాన్ నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని వివరిస్తూ ఉదయం 11:00 లకు తాడేపల్లి లోని ముఖ్యమంత్రి నివాసం నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి 11:45 కు కందుకూరు లోని టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకుంటారు. అక్కడ ప్రజా ప్రతినిధులు, నాయకులు ముఖ్యమంత్రి ని కలుసుకుంటారు. అనంతరం 11:50 కు అక్కడ నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి 12:05 కు దూబగుంట శివార్ల లో మెటీరియల్ రికవరీ ఫెసిలిటి సెంటర్ ను ప్రారంభిస్తారు. అనంతరం 12:20 కు దూబగుంట గ్రామానికి చేరుకుని గ్రామస్తులతొ కలసి పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొని, దూబగుంట కుంట దగ్గర మొక్కలు నాటుతారు. అనంతరం 1:30 నుండి 2:30 వరకు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ప్రజలతొ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 2:45 కు కందుకూరు నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి 3:25 కు తాడేపల్లి లోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీ, రవాణా తదితర శాఖల అధికారులందరూ వారికి కేటాయించిన విధులు వారు భాధ్యతతొ సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎక్కడా ఎటువంటి లోటు పాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించి ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను జయప్రదం చేయాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులతొ కలసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ ను నిర్వహించారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

### :ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
### :నియోజకవర్గ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరుతాం

**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 13:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 15వ తేదీ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణానికి విచ్చేయుచున్న సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం లో ఉన్న ప్రధాన సమస్యలైనా కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపటం, రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల నుంచి నీరు ప్రవహించే జి కే ఎన్ కాలువ వెడల్పు, గుడ్లూరు మండలం చిన లాటిరిపు గ్రామంలో హార్టికల్చర్ కాలేజీ నిర్మాణము, కందుకూరు పట్టణానికి నార్త్ బైపాస్ మంజూరు, పురపాలక సంఘంలో మౌలిక వసతుల కల్పనపై నియోజకవర్గ అభివృద్ధి కొరకు



కావలసిన నిధులపై ముఖ్య మంత్రివర్యులకు వినతిపత్రం అందజేయ నున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. మొదటిగా ముఖ్యమంత్రి టి ఆర్ ఆర్ కళాశాలలోని హెలిప్యాడ్ ప్రాంతం వద్ద దిగి కోవూరు రోడ్డు మీదగా దూబగుంట ప్రాంతం వద్ద ఏర్పాటుచేసిన వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం దూబగుంట గ్రామంలో గ్రామస్తులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొంటారు. కందుకూరు పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ నందు జరుగు బహిరంగ సభలో పాల్గొంటారు. కావున నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు కూటమి నేతలు పాల్గొనవలసిందిగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నాయకులు చదలవాడ కొండయ్య, ముచ్చు శ్రీను, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## కోడిగుడ్లు మరియు మాంసం పై అపోహలు వద్దు.

● డి.ఎ.హెచ్ ఓ నరసింహులు.

**అల్లూరి,పెన్ పవర్ పిబ్రవరి 13.** అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో కోడిగుడ్లు మరియు మాంసం పై అపోహలు వద్దని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.సీ.హెచ్. నరసింహులు తెలిపారు.రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాదిని కోళ్ళలో నిర్ధారించడం దృష్ట్య (గోదావరి జిల్లా) జిల్లాలోని పశు సంవర్ధక శాఖ ముందస్తు చర్యగా జిల్లాలోని స్థానిక పశువుల వైద్యాధికారులచే తనిఖీ చేయగా,ప్రస్తుతం జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లేదని మరియు జిల్లాలో కోళ్ళలో ఎటువంటి అసాధారణ మరణాలు నమోదు కాలేదని నిర్ధారించడమైనది.ముందస్తు వ్యాధి నిరోధక చర్యలలో భాగంగా జిల్లాలోని కోళ్ళ రైతులను తగు నివారణ చర్యలను చేపట్టి వ్యాదిని వ్యాపించకుండా జాగ్రత్త వహించగలరని సూచించడమైనది.ఇందులో భాగంగా ఇతర జిల్లాలు మరియు రాష్ట్రాల నుండి కోళ్ళ రవాణా విషయంగా స్థానిక చెక్ పోస్టు సిబ్బందిని అప్రమత్తం చేయడమైనది. అపోహలకు పోకుండా కోడి మాంసం మరియు గుడ్లు వినియోగించేవారు ఎప్పటిలాగే వినియోగించుకోగలరని తెలియజేయడమైనదని.కోడి గుడ్లు మరియు మాంసాలను బాగా ఉడికించి వినియోగించడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు ఏ సంస్థలు/శాఖలు ధృవీకరించలేదని తెలియజేయచేశారు,బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి ఎటువంటి అపోహలు,ఆందోళనలను నివృత్తి చేయడానికి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడమైనదని. బర్డ్ ఫ్లూ వ్యాధి నివారణ చర్యల నిమిత్తమై మరిన్ని వివరముల కొరకు స్థానిక పశు వైద్యాధికారులను సంప్రదించగలరని తెలిపారు.

## కోడిగుడ్లు మాంసం పై బర్డ్ ఫ్లూ యొక్క అపోహలు వద్దు.

● గొర్రెలకు మేకలకు టీకాలు పూర్తి చేయవలసిందిగా ఆదేశాలు.
● డి.ఎ.హెచ్.ఓ పశుసంవర్ధక శాఖ.





**పాడేరు,పెన్ పవర్ పిబ్రవరి 13.** అల్లూరి జిల్లా పాడేరు కేద్రం లో కోడిగుడ్లు మాంసం పై బర్డ్ ఫ్లూ యొక్క అపోహలు లేకుండా పశు వైద్యులు ప్రజలకు చైతన్య చేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.సీ.హెచ్. నరసింహులు సూచించారు.
స్థానిక పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో జిల్లాలోని అసిసెంట్ డైరెక్టర్లు మరియు పశు వైద్యులకు సమావేశం నిర్వహించారు,అలాగే 21వ లైఫ్ స్టాక్ సెన్సేస్ ఈ నెల లోపల పూర్తి చేయవలసిందిగా ఇంకా మిగిలి ఉన్న 373 గ్రామాలను తొందరగా పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు.
అలాగే గొర్రెలకు మరియు మేకలకు టీకాలు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు

## పీసా చట్టం పటిష్టం గా అమలు జరగాలి

ఎంపీడీవో జె .ఉమామహేశ్వరి



**కురుపాం,పెన్ పవర్, ఫిబ్రవరి-13,** పంచాయతీ రాజ్ విస్తరణ చట్టం (పీసా)1996 ఏజెన్సీ ప్రాంతంలో పటిష్టం గా అమలు జరిగేలా గ్రామ పంచాయతీ పీసా కమిటీ లు ఉత్సాహంగా పనిచేయాలని ఎంపీడీవో జె ఉమామహేశ్వరి కోరారు. గురువారం మండల పరిషత్ మీటింగ్ హాల్ లో పీసా కమిటీ లకు పీసా చట్టం పై శిక్షణ కార్యక్రమం రాష్ట్ర పంచాయతీరాజ్%ఉ%గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. కాకినాడ జిల్లా సామర్లకోట శిక్షణా కేంద్ర నుంచి వచ్చిన శిక్షకుడు పి.శ్రీనివాస్ పీసా చట్టం పటిష్టం గా అమలు చేయడం వల్ల జరిగే ప్రయోజనం వివరించారు. పీసా చట్టం లో అనేక అంశాలపై అవగాహన కల్పించారు. చట్టం పై పూర్తి స్థాయిలో అవగాహన పొందీ గ్రామ పంచాయతీ స్థాయిలో పటిష్టం గా అమలు చేయాలని. షెడ్యూల్ ప్రాంతాల్లో వారికి పీసా చట్టం ఓ వరం అని అన్నారు.

# నిర్వాసితులకు నష్టం జరగకుండా చర్యలు





**సబ్ కలెక్టర్ కల్పశ్రీ**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 13:** 516ఇ నేషనల్ హైవే కు రోడ్డుకిరువైపులా భూములు కోల్పోయిన వారికి ఎటువంటి నష్టం జరగకుండా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాల్లో రంపచోడవరం, గంగవరం, అడ్డతీగల, రాజవొమంగి మండలాలకు సంబంధించిన తాసిల్దారులతో, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో, వీఆర్వోలతో, ఫారెస్ట్ అధికారులతో, నేషనల్ హైవే అధరటి అధికారులతో, సర్వేర్లతో, ఆర్ అండ్ బి ఇంజనీర్లతో నేషనల్ హైవే 516ఇ రోడ్డుకు ఇరువైపులా భూములు కోల్పోయిన వారికి ప్యాకేజీ ద్వారా నష్టపరిహారం చెల్లించే విధంగా సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ నేషనల్ హైవే 516ఇ రంపచోడవరం మండలం ఐ పోలవరం గ్రామం నుండి రాజవొమంగి మండలం వరకు రోడ్డుకు ఇరువైపులా నష్టపోయిన గృహాలకు, చెట్లకు, భూములకు ప్యాకేజీ ద్వారా నిబంధన ప్రకారం నష్టపరిహారం చెల్లించేందుకు పెండింగ్ లో ఉన్న కేసులన్నిటికీ నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. నష్టపరిహారానికి పెండింగ్ లో ఉన్న కేసులను భూమి రాసి పోటల్ ప్రాసెస్ చేయుటకు భూములు కోల్పోయిన బాధితుల బ్యాంకు అకౌంట్ నెంబర్లు తీసుకోవాలని ఆమె అన్నారు. రంపచోడవరం డివిజన్లో నేషనల్ హైవే లో భూములు, ఇండ్లు, చెట్లు తదితరవి కోల్పోయిన బాధితులకు పూర్తిస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు కె. సూర్యనారాయణ, సి హెచ్. శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ నాలుగు మండలాలకు సంబంధించిన మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు, సర్వేర్లు నేషనల్ హైవే అదాటి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా సకాలంలో రెవెన్యూ సేవలు





**సబ్ కలెక్టర్ కల్పశ్రీ**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ,ఫిబ్రవరి 13:** ఏజెన్సీ లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వివిధ రకాలైన రెవిన్యూ సేవలు ప్రజలకు అందించాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్ప శ్రీ ఆదేశించారు. గురువారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో ఏడు మండలాలకు సంబంధించిన తాసిల్దార్లతో, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో, మండల సర్వేర్లతో, సచివాలయాలకు సంబంధించిన సర్వేర్లతో, వీఆర్ఓ లతో రెవెన్యూ సేవలు ప్రజలకు సకాలంలో అందించే విధంగా సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో అన్ని గ్రామాలలో గిరిజనులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం వివిధ రకాలైన రెవెన్యూ సేవలు సకాలంలో అందించాలని ఆమె అన్నారు. ఏజెన్సీలో కుటుంబ యాజమాని పేరు మీద ఉన్నటువంటి భూములు దరఖాస్తులు సమర్పించిన వెంటనే నిబంధనల ప్రకారం మ్యుటేషన్ చేయాలని ఆమె అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ కార్డు లబ్ధిదారులకు సకాలంలో రేషన్ అందజేయాలని ఆమె అన్నారు. తాసిల్దార్లు, వీఆర్వోలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని అదేవిధంగా వీఆర్వోలు, తాసిల్దార్లు ఏ గ్రామాల్లో తిరుగుతున్నది ఒక షెడ్యూల్ ఏర్పాటు చేసుకోవాలని అదేవిధంగా వీఆర్వోలు తాసిల్దారులు ఎక్కడ ఎక్కడ పర్యటనలు చేయుచున్నది రాష్ట్రస్థాయిలో పరిశీలించుచున్నారని ఆమె అన్నారు. ఏజెన్సీలో వివిధ రకాలైన సర్టిఫికెట్లు మంజూరు చేయుటకు పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఆమె అన్నారు. ఏజెన్సీలో ఉమ్మడి భూములు మ్యూటిషన్కు ఎన్ని దరఖాస్తులు వచ్చినవి అదేవిధంగా ఎన్ని పరిష్కరించినది మండలాల వారిగా ఆరా తీశారు. దేవీపట్నం మండలంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంబంధించిన వివరాలు పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదికల సమర్పించాలని అన్నారు. నేషనల్ హైవేకు సంబంధించిన వివరాలు పూర్తిస్థాయిలో పరిశీలించి సమర్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్లు పి.రామకృష్ణ, సిహెచ్ శ్రీనివాసరావు, కె. సత్యనారాయణ, కె. సూర్యనారాయణ, వేణుగోపాల్, బాలాజీ, డివిజనల్ సివిల్ సప్లై అధికారి విజయ భాస్కర్, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, ఈడీఎం నగేష్, అన్ని మండలాలకు సంబంధించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మండల సర్వేలు, వీఆర్వోలు, విలేజ్ సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వాలి

**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 13:** పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత శిక్షణ ఇవ్వాలని వక్ఫ్ బోర్డ్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎస్ ఏ గఫుర్ కోరారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలైన ఎంసెట్, జే ఈ ఈ, నీట్, ట్రిపుల్ ఈ పోటీ పరీక్షలకు కార్పొరేట్ విద్యాసంస్థలు, శిక్షణను అందిస్తున్నాయని ప్రతిభ ఉన్నా, ఆసక్తి ఉన్నా, పేదరికం కారణంగా కార్పొరేట్ విద్యాసంస్థల శిక్షణను, భారీ ఫీజులు చెల్లించే ఆర్థిక స్తోమత లేక, పేద విద్యార్థులు ముఖ్యంగా ఎస్.సి, ఎస్.టి. మైనారిటీ, బి.సి వర్గాల విద్యార్థులు ఈ శిక్షణను తీసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. పేద విద్యార్థులను ప్రోత్సహించి, వారికి చేయూతనిచ్చి, ఆసక్తి, అర్హతకలవారికి ప్రభుత్వమే ఉచితంగా లేదా స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇటువంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇప్పిస్తే, ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు ప్రతిభకు తగ్గ ఆసరా దొరికి, వారి భావి జీవితం అటు రాష్ట్రాభివృద్ధికి, ఇటు వారి భవిష్యత్తుకు ఉపయోగకరం అవుతుందన్నారు. అటువంటి పేద విద్యార్థులు, రేపటి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలుగా ఎదిగి సమాజ అభివృద్ధికి, రాష్ట్ర ప్రగతికి ప్రయోజనకరం అన్నారు. అదేవిధంగా పాలిటెక్నిక్, ఏ.పి. ఆర్.జె.సి. పరీక్షలకు సైతం, ఇటువంటి ఉచిత శిక్షణ అవకాశాన్ని కల్పించగలరని కోరారు.

## రేఖపల్లి గ్రామ రెవిన్యూ అధికారి మృతి




**వి.ఆర్.పురం పెన్.పవర్.ఫిబ్రవరి.13:** మండలంలోని రేఖపల్లి గ్రామానికి చెందిన కెచ్చల సుగుణ రేఖపల్లి గ్రామ రెవిన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.గురువారం మధ్యాహ్నం సుమారు1.48 సమయంలో విధులలో ఉంటూ అనారోగ్య కారణాల వలన మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న మండల తహసీల్దార్,వై.సరస్వతి,మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్,మడకం రామకృష్ణ,సంఘటనా స్థలానికి చేరుకొని,కెచ్చల సుగుణ,బంధువులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మట్టి ఖర్చుకు పదివేల రూపాయలు బందువులకు తహసీల్దార్,వై.సరస్వతి అందజేశారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అధికారులు విచారణ బట్టి చర్యలు తీసుకుంటాం



**రాజవొమ్మంగి పెన్ పవర్ ఫిబ్రవరి 13:** రాజవొమ్మంగి మండలంలోని గురువారం నాడు పాడేరు విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రసాద్ రాజవొమ్మంగి విద్యుత్ శాఖ కార్యాలయంలో జరిపిన సామాజిక తనిఖీల సందర్భంగా విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా రాజవొమ్మంగి గ్రామ చివరలో ఏర్పాటు చేసిన 11 విద్యుత్ స్తంభాల గురించి విలేకరులు ప్రశ్నించగా, ఆయన స్పందిస్తూ ఆ విషయంలో ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు అందినట్లు తెలిపారు. దీనిపై విజిలెన్స్ అధికారులు, పోలీసు అధికారులు విచారణ పూర్తి చేసిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజల్లో ఎలాంటి అనుమానాలు ఉండకూడదని, విచారణ అనంతరం స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని ఇంజనీర్ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలు తమకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతుండడంతో, అధికారుల తుది నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాల్సి ఉంది.

# సీలేరులో గాదే శ్రీనివాసులు నాయుడు గెలుపుకై విస్తృత ప్రచారం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి13:** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గూడెం కొత్తవీధి మండలం సీలేరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఏపీ ఆర్ స్కూల్, జూనియర్ కాలేజీ, మరియు డిఏవి పాఠశాలను పిఆర్టియు నాయకులు ఉపాధ్యాయులు సందర్శించి గాదే శ్రీనివాసులు నాయుడును మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. ఉమ్మడి విశాఖ జిల్లా పిఆర్టియు కన్వీనర్ డి. గోపీనాథ్, అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షులు కాలేశ్వర రావు, మరియు జి.అప్పలరాజు, అనకాపల్లి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కెవి రమణ ఎన్నికల ప్రచారంలో పాల్గొని గాదే శ్రీనివాసులు నాయుడును మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అల్లూరి జిల్లా ఆదివాసి జెఎసి సంఘం ధన్యవాదాలు తెలిపారు.

- ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కూడా నాన్ ట్రైబల్స్ కు సెంటున్నర భూమి ఇస్తామని ప్రకటించారు.
- ఈ రోజు అయ్యన్నపాత్రుడు చట్టాన్నే లేకుండా చేయడానికి పూనుకున్నారు.
- ఇదే వ్యాఖ్యనాలు ఐదేళ్ళ కిందట అరుకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చేసారు.
- గత ఎమ్మెల్సి ఎన్నికలకు ముందు ప్రస్తుత వైసిపి ఎమ్మెల్సి కుంబా రవిబాబు ఐదో షెడ్యూల్డ్ నే మార్చాలని ప్రకటించారు.
- ఇంకా గిడ్డి ఈశ్వరి లాంటివారు నాన్ ట్రైబల్స్ కు బహిరంగంగానే కొమ్ముకాస్తూ, వారి అక్రమ ఆస్తులకు బినామిలుగా ఉంటున్నారు.
- ఆదివాసి జెఎసి పిలుపు అందుకున్న మరుక్షణమే యావత్తు ఆదివాసి సమాజం కదిలిరావడాన్ని ఆదివాసి జెఎసి హర్షిస్తుంది.




**పాడేరు,పెన్ పవర్ పిబ్రవరి 13.**అల్లూరి జిల్లా స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/70 భూ బాధలాయింపు నిషేధ చట్టంపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి ఇచ్చిన ఫిబ్రవరి 12 రాష్ట్రవ్యాప్త ఏజెన్సి బందుకు స్పందించి, 1/70 భూ బాధలాయింపు నిషేధ చట్టం తొలగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, ఆదివాసుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రకటించి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి ధన్యవాదాలు తెలుపుకుంటుంది.

అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలతో అబద్రతకులోనైన అదివాసులలో మనోధైర్యం నింపదానికి ఫిబ్రవరి 12 తారికున రాష్ట్రవ్యాప్త ఏజెన్సి బందుకు అంధ్రప్రదే ఆదివాసి జెఎసి ఫిబ్రవరి మూడవ తారికున ప్రకటించింది. ఆదివాసి జెఎసి పిలుపు అందుకున్న మరుక్షణమే యావత్తు ఆదివాసి సమాజం కదిలిరావడాన్ని ఆదివాసి జెఎసి హర్షిస్తుంది. అంతేకాకుండా, ఆదివాసులతోపాటు మరికొన్ని రాజకీయ పార్టీలు, దాని అనుబంధ సంఘాలు ఉద్యమంలోకి కలిసిరావడం, వాణిజ్య, వ్యాపార వర్గాలు, రవాణా సంబందిత వర్గాలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించడాన్ని ఆదివాసి జెఎసి వృదయపూర్వకంగా స్వాగతిస్తుంది.కృతజ్ఞతలు తెలుకుంటుంది.అందరి సహకారంతో ఆదివాసి హక్కుల ఉద్యమాలు భవిష్యత్తులో ఇంకా బలపడాలని ఆశిస్తున్నాము.

సూదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి,సర్వోన్నతమైన పదవిలో ఉన్న అయ్యన్నపాత్రుడు ఏజెన్సి ప్రాంతాలలో నాన్ ట్రైబల్స్ (అదివాసేతరులు) భినామీ పేర్లుతో పెట్టుబడులు పెడితే,1/70 భూ బదలాయింపు నిషేద చట్టం అడ్డం పెట్టుకుని ఆ భినామీ ఆస్తులు లాగేసుకొంటారని, ఆదివాసుల రక్షణగా ఉన్న రాజ్యాంగ వ్యవస్థను కించపరుస్తు చేసిన వ్యాక్యలకు వ్యతిరేకంగా ఆదివాసి జెఎసి నిరసనలు కొనసాగుతుందని తెలియజేస్తున్నాము.ఈ నెల 24 వ తారీకు నుండి జరిగే అంధ్రప్రదే అసెంబ్లీ సమావేశాలలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదివాసులకు క్షమాపణలు చెప్పించాలని,ఆయనను స్పీకర్ పదవి నుండి భర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ ప్రకారం డిఎస్సి నోటిఫికేషన్ కు ముందుగా జివో నెంబర్ 3 విషయంలో సరియైన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ, అంధ్రప్రదేశ్ లో తక్షణమే %బూజ% ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఆదివాసి హక్కుల విషయంలో రాజకీయపక్షాలు ఆదివాసులకు సహజ ద్రోహులు కాగా,రాజకియ పార్టీలలో ఉన్న మన ఆదివాసి ప్రజాప్రతినిధులు అంతర్గత (పుట్టు) ద్రోహులు.వీరు చేస్తున్న ద్రోహపురిత చర్యలపై కుడా ఆదివాసి జేఏసీ ఉద్యమం కొనసాగిస్తుంది. 2009 లో పాడేరు పర్యటనకు వచ్చిన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఒకటిన్నర సెంట్లు భూమిని నాన్ ట్రైబల్స్ కు ఇస్తామని ప్రకటిస్తే అదే వేదికకు అద్యక్షత వహించిన అప్పటి మాజీ ట్రైబల్ వేల్ఫార్ మినిస్టర్ పసుపులేటి బాలరాజు ప్రతిపాదించారు. అలాగే రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కూడా నాన్ ట్రైబల్స్ సెంటున్నర భూమి ఇస్తామని ప్రకటించారు.ఈ రోజు అయ్యన్నపాత్రుడు చట్టాన్నే లేకుండా చేయడానికి పూనుకున్నారు.ఇదే వ్యాఖ్యనాలు ఐదేళ్ళ కిందట అరుకు మాజీఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చేసారు.గత ఎమ్మెల్సి ఎన్నికలకు ముందు ప్రస్తుత వైసిపి ఎమ్మెల్సి కుంబా రవిబాబు ఐదో షెడ్యూల్డ్ నే మార్చాలని ప్రకటించారు. ఇంకా గిడ్డి ఈశ్వరి లాంటివారు నాన్ ట్రైబల్స్ కు బహిరంగంగానే కొమ్ముకాస్తూ, వారి అక్రమ ఆస్తులకు బినామిలుగా ఉంటున్నారు.

ఆదివాసి హక్కులు కాలరాయడానికి ఏజెన్సీ ప్రాంతాలకు అక్రమంగా చొరబడిన వలసదారులతో అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉంటామని ప్రకటిస్తున్నారు. అటువంటి వారి కుహన రాజకీయ నాయకులు, బినామిదారులకు ఆదివాసి జెఎసి ఎట్టి పరిస్థితుల్లో సహించబోదని హెచ్చరిస్తున్నాము. ఫిబ్రవరి 12 న ఫిలుపునకు ఆదివాసులు స్పందించిన తీరు ఆదివాసి జెఎసి నాయకత్వానికి ఎంతో భారోశానిచ్చింది.ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ నేతలు.

ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర.కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు.శతక బుల్లిబాబు.బహుజన సమాజ్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు సుర్ల అప్పారావు.గిరిజన విద్యార్థి సంఘం నాయకులు అల్లూరి జిల్లా సెక్రెటరీ బూడిద మాధవరావు,రాష్ట్ర అధ్యక్షులు కిరసాని కిషోర్,పెదబయలు మండల అధ్యక్షులు మణుగూరు బాబుజి,శేఖర్, జి గౌరీ శంకర్,కడప సత్యనారాయణ, నవీన్ కుమార్, శివ,ఆదివాసి మహాసభ సెక్రటరీ వి బొంజునాయుడు నాయుడు, జై కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## కోడిగుడ్లు, మాంసం పై అపోహాలు వద్దు

జిల్లా పశుసంవర్ధక అధికారి




**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 13 :** కోడిగుడ్లు, కోడి మాంసంపై అపోహాలు వద్దని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శివ్వాల మన్మధరావు తెలిపారు.

రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాధిని గోదావరి జిల్లాలో కోళ్ళలో నిర్ధారించడం దృష్ట్యా జిల్లాలోని పశు సంవర్ధక శాఖ ముందస్తు చర్యగా జిల్లాలో స్థానిక పశువైద్యాధికారులతో తనిఖీ నిర్వహించగా, ఇప్పటి వరకు జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లేదని నిర్ధారణ జరిగిందని చెప్పారు. ఈ మేరకు మన్మధరావు గురువారం పలు ప్రాంతాల్లో సందర్శించారు.

జిల్లాలో కోళ్ళలో ఎటువంటి అసాధారణ మరణాలు నమోదు కాలేదని నిర్ధారించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ముందస్తు వ్యాధి నిరోధక చర్యలలో భాగంగా జిల్లాలోని కోళ్ళ రైతులకు తగు నివారణ చర్యలను చేపట్టి వ్యాది వ్యాపించకుండా జాగ్రత్త వహించాలని సూచించినట్లు ఆయన చెప్పారు. ఇందులో భాగంగా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి కోళ్ళ రవాణాపై స్థానిక చెక్ పోస్టు సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. కోడి మాంసం, గుడ్లు వినియోగించేవారు ఎటువంటి అపోహాలు అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. కోడి మాంసం, గుడ్లు

ఎప్పటిలాగే వినియోగించుకోవచ్చని ఆయన అన్నారు. కోడి గుడ్లు, మాంసాలను బాగా ఉడికించి వినియోగించడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు ఏ సంస్థలు / శాఖలు ధృవీకరించలేదని ఆయన పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి ఎటువంటి అపోహాలు, ఆందోళనలను నివృత్తి చేయడానికి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు 17 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. పొరుగు రాష్ట్రాల నుండి మన జిల్లాలోకి వ్యాధి సోకిన కోళ్లు రవాణా జరగకుండా జిల్లా లో 5 చెక్ పోస్ట్ లలో సిబ్బంది ని నియమించినట్లు ఆయన చెప్పారు. బర్డ్ ఫ్లూ వ్యాధి నివారణ చర్యల నిమిత్తం మరిన్ని వివరాలకుస్థానిక పశు వైద్యాధికారులను సంప్రదించా లని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నష్టపోయిన కాఫీ తోటలకు నష్టపరిహారం చెల్లించాలి

- నష్టపరిహారం ఇవ్వకుండా నేషనల్ హైవే పనులు చేపట్టటం బాధాకరం
- 15 రోజుల్లో నష్టపరిహారం చెల్లించకపోతే ఆందోళన తీవ్రతరం
- రంపుల చాపరతిపాలెం ప్రజల హెచ్చరిక





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీలో రంపుల ఘాటి వద్ద అనగా చిన్న కాట్రగడ్డ నుండి రంపుల వరకు గల ఘాట్ రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాఫీ తోటలను తొలగించి నేషనల్ హైవే నిర్మాణం పనులు చేపడుతున్నారు. నేషనల్ హైవే సర్వేయర్లు, ప్రభుత్వ సర్వేయర్లు నష్టపోయిన కాఫీ తోటలకు నష్టపరిహారాన్ని లెక్కించినప్పటికీ ఇప్పటివరకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించలేదు. దీంతో రంపుల మరియు చాపరాతిపాలెం గ్రామస్తులు నేషనల్ హైవే ఇంజనీరింగ్ అధికారులను నిలదీశారు. రోడ్డు పనులు ప్రారంభమై ఇప్పటికే ఇద్దరు కలెక్టర్లు బదిలీపై వెళ్లి, మూడవ కలెక్టర్ విధుల్లో ఉన్నప్పటికీ ఇప్పటికీ నష్టపోయిన కాఫీ రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోవడం బాధాకరమని, భూముల కోల్పోయిన కాఫీ రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. 15 రోజులలో భూములు కోల్పోయిన కాఫీ రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే నేషనల్ హైవే పనులను అడ్డుకుంటామని, ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సానుకూలంగా స్పందించిన నేషనల్ హైవే జెఈ లోకేష్ నష్టపరిహారం విషయం ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ వసుపరి ప్రసాద్, పాస్టర్ తిమోతి, విరోజి త్రిమూర్తులు, మాజీ ఎంపీటీసీ జి.భవాని, పరమేశ్వరరావు,సీతమ్మ,పద్మ కల్పన,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి ఓటర్ ను కలిసిన ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం.

- ఓటు వేయాలని కోరుతున్న, రాష్ట్ర జీసీసీ చైర్మన్.కిడారి. శ్రావణ్ కుమార్,





**పాడేరు,పెన్ పవర్ పిబ్రవరి 13.**

అల్లూరి జిల్లా ఉమ్మడి ఉభయ గొదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్థి పేరాబత్తుల. రాజశేఖరం గెలుపుకు కృషి చేయాలనీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జీసీసీ చైర్మన్.కిడారి శ్రావణ్ కుమార్ తణుకు నియోజకవర్గ శాసన సభ్యులు ఆరిమిల్లి రాధ కృష్ణ తణుకు టౌన్ 1వ వార్డులో తిరుగుతూ ప్రతి ఒక్క ఓటరును కలిసి కూటమి అభ్యర్థిని గెలిపించవలసిందిగా కోరుతూ ప్రతి ఒక్కరిని కరపత్రాలు ఇస్తూ ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఈ సందర్భం గా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి.నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగుల అవకాశాలు కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని అందుకే కూటమి ప్రభుత్వాన్ని డబల్ ఇంజన్ సర్కాన్ని ఢిల్లీలో గెలిపించారని.విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావూస్ వెళ్లి కంపెనీలతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరి ఉన్నారని.ఉద్యోగస్తుల సమస్యలు రైతులు నిరుద్యోగుల పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వం పై నమ్మకం ఉంచి కూటమి అభ్యర్థి అయిన పెరబత్తుల రాజశేఖర్%శీ% ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని.గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గెలుపుకు సహకరించిన మీకు రాజశేఖర్ గెలుపుకు తిరుగే లేదని.భారీ మెజార్టీతో బత్తుల రాజశేఖర్ విజయం సాధించాలని 1వ వార్డులో ప్రతి ఓటర్ను కలిసి రాష్ట్ర జిసిసి చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో బిజెపి టీడీపీ జనసేన నాయకులు పాల్గొన్నారు

## మన్యంలో మాణిక్యం విద్యాసాగర్





**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 13, పెన్ పవర్ :**లోవముతా గిరిజన గ్రామంలో పుట్టి పెరిగిన ఆదివాసి బిడ్డ మన్యం లో మాణిక్యం పువ్వల.విద్యాసాగర్.

వివరాల్లోకి వెళితే :-సొంత గ్రామం, దుడ్డుఖల్లు పంచాయతీలో,చేరియున్న దొంగరికిక్కువ. తండ్రి :- పువ్వల.ధర్మారావు( గవర్నమెంట్ ఉపాధ్యాయులు), తల్లి:- పువ్వల. పద్మావతి, పువ్వల.విద్యాసాగర్ 2012 సంవత్సరంలో కురుపాం జడ్పిహెచ్ స్కూల్లో ఆరో తరగతి జాయినింగ్ అయ్యి, తరువాత 2013 వ సంవత్సరంలో విద్య తోపాటు కరాటే నేర్చుకోవాలని కోరికతో ఏపీ మోడల్ స్కూల్ కురుపాంలో ఏడవ తరగతికి జాయినింగ్ అయ్యాడు. అప్పట్లో ఏ.పీ మోడల్ స్కూల్ లో కరాటే కోచ్:- మండంగి పురుషోత్తం ఆధ్వర్యంలో కరాటే నేర్చుకోవటం మొదలుపెట్టాడు, 2013 వ సంవత్సరంలో విద్యాసాగర్ కృషి పట్టుదలతో ఏడాది తిరగకుండానే మొట్టమొదటిసారి విశాఖపట్నంలో జరిగిగే రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం లో నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో అండర్ 14 విభాగంలో సెకండ్ స్థానం లో వెండి పతాకం సాధించాడు, అలాగే 2014లో బ్లాక్ బెల్ట్ టెస్ట్ లో ఫస్ట్ డాన్ ఉత్తీర్ణుడయ్యాడు,అదేవిధంగా హిమాచల్ ప్రదేశ్ భైద్యనాథ్ పండల్ లో జరిగిన 2014 జనవరి 14 టూ 15 తేదీలలో యూనివర్సల్ షోటోఖాన్ కరాటే డు ఇండియా, అసోసియేషన్ ఆధ్వర్యంలో 40 టూ 45 బరువు విభాగంలో కుమిటీలో తలబడి మొదటి స్థానము స్వర్ణ పథకం దక్కించుకున్నాడు, అదే విధంగా కాయ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 40 టూ 45 విభాగంలో కూడా స్వర్ణ పథకం సాధించాడు, అలాగే లక్ష రూపాయలు ప్రైజ్ మనీ కూడా దక్కించుకున్నాడు.

అదేవిధంగా పంజాబ్ లో జరిగే స్టూడెంట్స్ ఒలింపిక్స్ నేషనల్ గేమ్స్ 36 టు 40 విభాగంలో మళ్లీ స్వర్ణ పథకం సాధించి సత్తా చాటాడు.

అలాగే ఈ మధ్య జనవరి లో 1, 2 తేదీలలో జరిగిన విశాఖపట్నం ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ లో స్వర్ణ పథకం సాధించాడు.

విద్యాసాగర్ 2012 సంవత్సరం నుండి 2025వ సంవత్సరం వరకు కరాటే లో పతాకాల వర్షం కురిపిస్తూనే ఉన్నాడు. ఇప్పటివరకు విద్యాసాగర్ సాధించిన పథకాలు. పతకాలు :- 15 బంగారు పతకాలు, 18 వెండి పతాకాలు, 10 రజిత పథకాలు సాధించారు. ఈ మేరకు పువ్వల విద్యాసాగర్ విజయాలను గుర్తించి న జట్టు వ్యవస్థాపకుడు పారినాయుడు మాస్టారు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 2015 వ సంవత్సరంలో సన్మానం చేయడం కూడా జరిగింది. విద్యాసాగరు ఎక్కడ అడుగుపెట్టిన విజయాలే.

విద్యాసాగర్ మాట్లాడుతూ :- కరాటే లో నాకు మంచి నైపుణ్యం ఉన్న సరైన ప్రోత్సహం లేనందున ముందుకు రాణించలేకపోతున్నాను. అందువలన సంబంధిత అధికారులు నన్ను గుర్తించి ఇంకా మరెన్నో పథకాలు సాధించుట కొరకు సహకరించగలరని పత్రిక ద్వారా తెలియజేసుకుంటున్నాను.

## గిరిజన విద్యార్థి సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు బూడిదే సుమన్ కి ప్రథమ వర్ధంతి.



**పాడేరు,పెన్ పవర్ పిబ్రవరి 13.**అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన విద్యార్థి సంఘం( జి ఎస్ యూ) జిల్లా నాయకుడిగా ఎదిగి,విద్యార్థుల సమస్యల సాధనకు కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు బూడిదే.సుమన్ గతేడాది ఫిబ్రవరి 16 న మరణించారు.సుమన్ మరణం నేటితరం విద్యార్థి ఉద్యమాలకు తీరని లోటు. విద్యార్థి లోకానికి సుమన్ చేసిన సేవలను గుర్తు చేసుకోవడానికి ఈ నెల 16 ఆదివారం నాడు పాడేరు లోని గిరిజన విద్యార్థి సంఘం (జి ఎస్ యు) భవనం వద్ద ప్రథమ వర్ధంతిని గిరిజన విద్యార్థి సంఘం (జి ఎస్ యు) నిర్వహిస్తుంది. గిరిజన విద్యార్థి సంఘం నాయకులు,శ్రేయోభిలాషులు, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరు కావాలని కోరుతున్నారు.

# బెజవాడ మెట్రో అడుగులు

**విజయవాడ, ఫిబ్రవరి 13, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టుపై మరో ముందడుగు పడింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. గతంలో మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి భూమిని సేకరించేందుకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేసినా అప్పట్లో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌అధికారులు మరోసారి భూసేకరణ పనులు ప్రారంభించారు. ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో దాదాపు 90 ఎకరాల భూమి అవసరమని కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సంబందించి ప్రతిపాదనలను అధికారులు తాజాగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. తొలి దశలో భాగంగా గన్నవరం నుంచి పీఎన్ బీఎస్, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నారు.మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ఎక్కడెక్కడ ఎంత భూమి అవసరమనే ప్రతిపాదనలను మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు సిద్ధం చేశారు. ప్రాజెక్టులో భాగంగా అధికారులు రెండు కారిడార్లలో 34 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. గతంలో కూడా భూసేకరణకు నోటిఫికేషన్ రిలీజ్ చేసి టెండర్లు పిలిచారు. అయితే, కొన్ని కారణాల వల్ల ప్రక్రియ ముందుగు వెళ్లలేదు. అందుకే అప్పుడు భూసేకరణ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఇప్పుడు మరోసారి అధికారులు భూసేకరణ ప్రక్రియ మొదలుపెట్టారు. రెండు జిల్లాల పరిధిలో మొత్తం 90 ఎకరాల భూమి అవసరం కాగా.. విజయవాడలో 30 ఎకరాలు, మిగిలిన భూమిని కృష్ణా జిల్లా నుంచి సేకరించనున్నారు. నిడమనూర్ లో కోచ్ డిపో ఏర్పాటుకు తొలి ప్రణాళికను కేసరపల్లికి మార్చారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ ఫేజ్-1 గన్నవరం, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకు అవసరమైన భూమికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలల కలెక్టర్లు, మెట్రో రైలు అధికారులతో త్వరలోనే



సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.ప్రాజెక్టులో భాగంగా మొదటి కారిడార్ పీఎన్ బీఎస్ వద్ద ప్రారంభమై విజయవాడ రైల్వే స్టేషన్ ను కలుపుతూ ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు వద్ద నేషనల్ హైవేకి చేరుకుని.. గన్నవరం వరకే కొనసాగనుంది. 12.5 కిలో మీటర్లు ఉండే రెండో కారిడార్ పీఎన్ బీఎస్ వద్ద స్టార్ట్ అయ్యి బందరు రోడ్డు, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, కన్నూర్, పోరంకి మీదుగా విక్టోరియా మ్యూజియం, ఇందిరా గాంధీ స్టేడియం, కృష్ణానగర్, తదితర ముఖ్యమైన ప్రదేశాలను కవర్ చేస్తూ పెనమలూరు వరకు కొనసాగనుంది.ముందు ప్రభుత్వం నాలుగు కారిడార్ లు నిర్మించాలని లక్ష్యం పెట్టుకున్నా.. ప్రస్తుతం రెండు కారిడార్ల పైనే దృష్టి పెట్టింది. విజయవాడలోని పీఎన్ బీఎస్ లో రెండు కారిడార్లు అనుసంధానం అయ్యేలా చేసేందుకు సిద్దం చేసిన ప్రతిపాదనల ప్రకారం అధికారులు భూసేకరణ ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# రజనీ ఫ్రస్టేషన్ పీక్స్...

**గుంటూరు, ఫిబ్రవరి 13, పెన్ పవర్:** మాజీ మంత్రి విడదల రజినీ విపరీతమైన ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నారు. జగన్ కేబినెట్‌లో మినిస్టర్‌గా ఉన్నప్పుడు కూడా ఎప్పుడూ పరుష పదజాలం వాడని ఆమె ఇటీవల సవాళ్లు విసురుతూ.. తన రాజకీయ గురువు ప్రత్తిపాటి పుల్లారావుని టార్గెట్ చేస్తుండటం అభద్రతాభావంతోనే అన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. వైసీపీ హయాంలో పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె ఓటమి తర్వాత పార్టీ మారడానికి ప్రయత్నించారన్న ప్రచారం జరిగింది. అయితే అది సాధ్యపడక పోవడంతో ఇప్పుడు కేసుల భయంతో సవాళ్ల పర్వానికి తెర లేపుతున్నారంటున్నారు. అసలు ఆమెలోని కొత్త కోణంపై జరుగుతున్న చర్చేంటి.తనపై కేసు నమోదు అవ్వగానే మాజీ మంత్రి విడదల రజినీ వాయిస్ సడన్‌గా మారిపోయింది. మునుపెన్నడూ లేని విధంగా తెగ ఆవేశపడిపోతున్నారామె.. 2019 ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి టీడీపీ టికెట్ ఆశించిన ఆమె.. అది దక్కక పోవడంతో వైసీపీ బాట పట్టారు. అప్పటికే చిలకలూరిపేటలో టీడీపీ నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చక్రం తిప్పుతున్నారు. రజినీని టీడీపీలోకి తీసుకొచ్చి ప్రోత్సహించింది ఆయనే.. అలాంటి రాజకీయ గురువుపై తిరుగుబాటు చేసిన రజినీ వైసీపీ నుంచి పోటీ చేసి ప్రత్తిపాటి పుల్లారావు లాంటి దిగ్గజాన్ని ఓడించడం అప్పట్లో పెద్ద సంచలనం రేపింది..మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన రజినీకి మంత్రివర్గ విస్తరణలో జగన్ కేబినెట్ బెర్త్ ఇచ్చారు. మంత్రిగా పని చేసినప్పుడు కూడా రజినీ ఏనాడు ప్రత్యర్థులపై పరుష పదజాలంతో విరుచుకు పడలేదు. అయితే ఆమె తన పీఏ, కుటుంబ సభ్యులతో కలిసి అవినీతికి పాల్పడి పెద్దఎత్తున కూడపెట్టుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వివిధ ఆరోపణలకు సంబంధించి ఆమె నగదు తిరిగి చెల్లించి సెటిల్‌మెంట్లు చేసుకున్నారంట. ఆ క్రమంలో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌లో రజినిపై.. ఇటీవల ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. టీడీపీ అధ్యక్షుడు పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2019 లో సీఐగా ఉన్న సూర్యనారాయణతో పాటు, రజిని పీఏలు నాగఫణీంద్ర, రామకృష్ణపై కూడా కేసు నమోదు చేశారు.తనపై కేసుల నమోదు కావడానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కారణమని భావిస్తున్న రజినీ.. ఓ రేంజ్‌లో చెలరేగిపోయారు. టైమ్ వచ్చినప్పుడు అందరి లెక్కలూ తేలుస్తానని ఆమె అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు తాను? చిలకలూరిపేట వదలి వెళ్లానని.. అంతే తప్పు.. నియోజకవర్గాన్ని వీడే ప్రసక్తే లేదన్నారు మాజీమంత్రి. 30 ఏళ్ల పాటు తాను అక్కడే ఉంటానంటూ ఘాటుగానే స్పందించారు. అందరికీ ఫ్యామిలీలు ఉన్నాయనే విషయాన్ని పుల్లారావు గుర్తు పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు రజినీ. రాజకీయాల నుంచి రిటైర్ అయిపోయినా.. వారిని వదలనంటూ వార్నింగ్ కూడా ఇచ్చేశారు. దానిపై ప్రత్తిపాటి కూడా ధీటుగానే స్పందించారరజినీ ఆ స్థాయిలో సవాలు విసరడం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌గా మారింది. మునుపెన్నడూ లేని విధంగా రజినీ అలా చెలరేగిపోవడంపై వైసీపీ నేతలు కూడా ఆశ్చర్యపోతున్నారంట..

గత ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గం కాకుండా.. రజినీని గుంటూరు నుంచిపోటీ చేయించారు జగన్. అభ్యర్థుల అందరిపైనా సర్వేలు చేయించిన వైసీపీ అధినేత.. రాష్ట్రవ్యాప్తంగా పలువురి స్థానాలను మార్చేశారు. రజినీ చిలకలూరిపేటలో గెలవడం అసాధ్యమని సర్వేల్లో తేలడంతో ఆమెను గంటూరు వెస్ట్‌కి మార్చినా ఆమె గట్టెక్కలకపోయారు.రజిని మంత్రిగా ఉన్న టైమ్‌లో మైనింగ్, ఇసుక తరలింపులో దందాలు నడిచారన్న ఆరోపణలున్నాయ. తన పీఏల సాయంతో క్రషర్ యాజమానులను బెదిరించారని.. పెట్రోలు బంకులను కూడా ఆమె లాక్కున్నారంటూ ఆరోపణలు వచ్చాయి. దాంతో పాటు నాడు తెలుగుదేశం నేతలపై కేసులు పెట్టించారని.. తద్వారా ఎంతోమంది కార్యకర్తలు కూడా ఇబ్బంది పడ్డారని.. టీడీపీ ఆరోపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. చాలామందిపై కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో రజినీపైనా కేసు పెట్టడంతో ఆమె తీవ్ర ఆగ్రహానికి గురయ్యారనే టాక్ నడుస్తోంది. 30ఏళ్లు చిలకలూరిపేటలోనే రాజకీయం చేస్తానని.. ప్రత్తిపాటి పుల్లారావు ఎక్కడున్నా వదిలేది లేదంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. రజినీ ఆ స్థాయిలో ఫైర్ అవ్వడానికి భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారడమే కారణమంటున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొంత కాలం సైలెంట్‌గా ఉన్న విడదల రజినీ.. రాజకీయ అండ కోసం జనసేనలో చేరడానికి ప్రయత్నించారంట. ప్రస్తుతం జనసేనలో ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ద్వారా జనసేనలోకి వెళ్లడానికి ట్రై చేశారన్న ప్రచారం జరిగింది అయితే ఆమెపై ఉన్న అవినీతి ఆరోపణలతో జనసేన నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదంట.. కూటమి పార్టీల్లో చేరే అవకాశం ఎలాగూ లేక పోవడంతో.. ఆమె వైసీపీలోనే భవిష్యత్తు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.రజినీ కోరికను మన్నించి జగన్ ఆమెను తిరిగి చిలకలూరిపేట ఇన్చార్జ్‌గా ప్రయటించడంతో.. ఆమె అక్కడ తన పునాదులు బలోపేతం చేసుకునే పనిలో పడ్డారు. తనపై కేసు నమోదవ్వడంతో ఉలిక్కిపడిన ఆమె.. తనలోని మరో కోణం చూపిస్తున్నారు. తన రాజకీయ గురువు ప్రత్తిపాటిపై రజినీ ఆ స్థాయిలో ధ్వజమెత్తడం ఇదే తొలిసారి.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆమె ఎవరినీ దూషించడం కాని, సవాళ్లు విసరడం కాని చేసిన దాఖలాలు లేవు.. వైసీపీ అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చినా ఆమె ప్రత్తిపాటి పుల్లారావుపై గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో వార్నింగ్ ఇవ్వలేదు. అయితే తాజాగా ఆమె బరస్ట్ అవ్వడానికి కేసుల భయమే కారణమంటున్నారు. మరి చూడాలి ముమ్ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో?

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# మహిళల కోసం వర్క్ ఫ్రమ్ హోమ్...
# జీసీసీ పాలసీ 4.0 కోసం కసరత్తు

**కాకినాడ, ఫిబ్రవరి 13, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్క్ ఫ్రం హోమ్ జాబ్‌ను ప్రోత్సహిస్తోంది. ముఖ్యంగా మహిళలకు ఇంటి నుంచి పని చేయడం సౌలభ్యంగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇంట్లో నుంచి పని చేయడం వల్ల శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం పెరిగే అవకాశం ఉంటుందని ట్విట్టర్ వేదికగా సీఎం వ్యాఖ్యానించారు.రాష్ట్రంలోని మహిళల కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. అంతర్జాతీయ సైన్స్ లో మహిళలు, బాలికల దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. రోజురోజుకీ అధునాతన టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ఇంటి నుండి పని చేసే సంస్కృతి పెరిగిందన్నారు. సైన్స్ రంగంలో విజయం సాధిస్తున్న మహిళలను సీఎం ప్రశంసించారు. ప్రభుత్వం ఇంటి నుంచి పని చేయడాన్ని పెద్ద ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నట్లు పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ లాంటి రంగాలలో మహిళలకు సమాన అవకాశాలు అందించడానికి ఏపీ సర్కార్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కరోనా మహమ్మారి అనంతరం వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రాముఖ్యత అందిరకీ తెలిసిందని ఆయన తెలిపారు. అన్ని రంగాలలో మహిళలకు సమానమైన అవకాశాలు సృష్టించడానికి తాము కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.వర్క కల్చర్‌లోకి మహిళలను భారీగా తీసుకొచ్చేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో భారీ ఎత్తున వర్క్‌ఫ్ర హోమ్ కల్చర్ డెవలప్ చేయడానికి చర్యలు చేపట్టబోతున్నట్టు పేర్కొన్నారు. కరోనా తర్వాత పని విధానంలో చాలా మార్పు వచ్చిందని అన్నారు. పనితనాన్ని సులభంగా తెలియజేసేందుకు అవసరైన సాంకేతికత కూడా అందుబాటులోకి వచ్చిందని గుర్తు చేశారు. వర్క్ ఫ్రమ్‌హోంకు ప్రాధాన్యత కూడా పెరిగిందని వెల్లడించారు. రిమోట్ వర్క్, కోవర్కింగ్ స్పేస్‌లు, నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్‌లు వంటి భావనలు విస్తృతమవుతున్నాయని తెలిపారు. అవి వ్యాపారాలను, ఉద్యోగాలను సులభతరం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా మహిళల సౌలభ్యం కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని ప్రారంభించడానికి పెద్ద ఎత్తున్న తమ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రిమోట్ వర్కింగ్, కో- వర్కింగ్ స్పేస్, ఎక్కడి నుంచి అయినా వర్క్ చేసుకునే సౌలభ్యం ఉంటుందని అన్నారు. ఇవి కంపెనీలకు, ఉద్యోగులకు, వ్యాపార వేత్తలకు మంచి ఫలితాలు అందజేస్తాయని ఆయన తెలిపారు. మెరుగైన పని చేయడంతో పాటు వర్క్ లో మంచి ఔట్ పుట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.. కాబట్టి వర్క్ ఫ్ర హోమ్ ఉద్యోగాలు మహిళలకు ఎంతో ఉపయోగకరమని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యం అత్యవసర సర్వీసులైన రెవెన్యూ , పోలీసు, హాస్పిటల్, టీచర్లు విభాగాలు తప్పించి మిగిలిన విభాగాల్లో ఆఫీసుకు వచ్చే అవసరం ఉండదు. ఇలాంటి ఉద్యోగాలకు ఇంటి నుంచే పని కల్పించే యోచనలో ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. మహిళలు ఆఫీస్ లో ఉద్యోగం చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎంతో అలసిపోతున్నారు. ఈ రెండింటిని బ్యాలెన్స్ చేయడానికి వర్క్ ఫ్రమ్ హోం ఆప్షన్ కరెక్ట్ గా ఉంటుందని సీఎం అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో మహిళ ఉద్యోగుల పాలిట ఇది అర్థవంతమైన మార్పుకు ఇది శ్రీకారం చుట్టబోతుందని సీఎం తెలిపారు. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ఒక గేమ్ ఛేంజింగ్ పాలసీ అని చెప్పారు. ఏపీలో పత్రి నగరం, పట్టణం, మండలంలో సాఫ్ట్ వేర్ ఆఫీసులు పెట్టడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగం చేయడం ల్ల మహిళలకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## టూరిజం ప్రాజెక్టులకు మహర్దశ

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 13, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటకరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ముఖ్యంగా టూరిజం ప్రాజెక్టులను త్వరితగతిన వేగంగా పూర్తి చేయడానికి అడుగులు వేస్తుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అనుమతులు శరవేగంగా రావడానికి అవసరమైన ప్రతిపాదనలకు ఓకే చెప్పనుంది. దీంతో ఏపీలోని పలు టూరిజం ప్రాజెక్టులకు మహర్దశ పట్టనుంది. ఆంధ్రప్రదేశ్ స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయనున్న నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన ఆమోదించాలని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అభ్యర్థనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. మరో వారం, పది రోజుల్లో సంబంధిత ప్రక్రియ చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు మంత్రి కందుల దుర్గేశ్ కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వ పథకాల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. ప్రధానంగా విశాఖపట్టణం జిల్లా సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు అరవై శాతం పూర్తయ్యాయని, కాకినాడ జిల్లా అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారుఇవన్నీ పూర్తయితే పర్యాటక రంగం పూర్తిగా అభివృద్ధి చెందడంతో పాటు రాష్ట్రానికి కూడా అదనంగా ఆదాయం రానుంది. గత ప్రభుత్వం లెక్కకు మించిన అప్పులు చేయడంతో దానిని పూడ్చుకునేందుకు ప్రతి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోకస్ పెట్టారు. అందులో ఏపీలో టూరిజానికి ప్రత్యేకత ఉంది. దేవాలయాలతో పాటు విశాలమైన సముద్ర తీర ప్రాంతం కూడా ఉండటం, బీచ్ లతో పాటు కోనసీమ అందాలు వంటి వాటితో పాటు అరకు వంటి వాటిని హైలెట్ చేయగలిగితే ఎక్కువ మంది పర్యాటకులు వచ్చే అవకాశముంది. ఏపీకి టూరిజం నుంచి అత్యధిక ఆదాయం రాబట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేయడంలో భాగంగా ప్రతి చిన్న విషయాన్ని కూడా పరిశీలిస్తుంది. వాటిని గ్రౌండ్ చేయడానికి సిద్ధమవుతుంది. అక్కడ పర్యాటకులకు అవసరమైన అన్ని సదుపాయాలతో పాటు రవాణా, వసతి వంటి సౌకర్యాలపై దృష్టి పెట్టింది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## చంద్రబాబు ఫోన్ లిఫ్ట్ చేయని జనసేనాని



**విజయవాడ, ఫిబ్రవరి 13, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి వార్తల్లోకి ఎక్కారు. ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ కు కూడా దూరంగా ఉన్నారు. కనీసం ముఖ్యమంత్రికి సమాచారం ఇవ్వకుండా పవన్ కల్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ కోసం దక్షిణ భారత దేశంలోని తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు మూడు రోజుల పర్యటనకు వెళ్లడమూ రాజకీయంగా చర్చనీయాంశమైంది. అయితే పవన్ కల్యాణ్ గత కొద్ది రోజుల నుంచి ఏపీ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అధికారిక కార్యక్రమాల్లోనూ ఆయన పాల్గొనడం లేదు. అయితే ఆయనకు జ్వరంతో పాటు తీవ్రమైన నడుంనొప్పి ఉందని, వైద్యుల సూచనల మేరకు ఆయన హైదరాబాద్ లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు.స్పాండిలైటిస్ తో బాధపడుతూ, జ్వరం బారిన పడిన పవన్ కల్యాణ్ కొద్దిగా తేరుకున్న వెంటనే సనాతన ధర్మయాత్ర పేరిట దేవాలయాల సందర్శనకు వెళ్లారంటే ఎవరూ నమ్మడం లేదు. ఈ నెల 6వ తేదీన పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశానికి హాజరు కాలేదు. అలాగే నిన్న కార్యదర్శులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశాలకు కూడా దూరంగానే ఉన్నారు. తన శాఖలకు సంబంధించిన విషయాలను కూడా గత కొద్ది రోజుల నుంచి పట్టించుకోవడం లేదు. వాటిన్నింటినీ పక్కన పెడితే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఫోన్ చేసినప్పుడు ఆయన లిఫ్ట్ చేయకపోవడం కూడా రాజకీయంగా చర్చకు దారి తీస్తుంది. ఇది కేవలం నలత వల్ల ఫోన్ లిఫ్ట్ చేయలేదా? లేక కలత చెందారా? అన్నది జనసైనికుల్లోనూ చర్చనీయాంశమైంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కల్యాణ్ తో మాట్లాడేందుకు నాదెండ్ల మనోహర్ చేత ప్రయత్నించినప్పటికీ అది కూడా సాధ్యపడలేదు. నాదెండ్ల మనోహర్ ఫోన్ కు కూడా ఆయన స్పందించలేదు. ఏదో తేడా కొట్టినట్లుందని, ఏపీ రాజకీయాల్లో ఏదో కాలిన కమురు వాసన వస్తుందని కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. మూడు రోజుల పాటు ఏకబిగిన తమిళనాడు, కేరళలో పర్యటించడం అంటే మామూలు విషయం కాదు. అన్ని దేవాలయాలకు వెళ్లాలంటే కేవలం విమానాల నుంచి మాత్రమే కాకుండా కొన్ని కిలోమీటర్లు రహదారిపైన కూడా పర్యటించాల్సి ఉంది. పవన్ కల్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, ఆనంద్ సాయిలు మాత్రమే ఉన్నారు. మరొక వైపు కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి పవన్ కల్యాణ్ ప్రధాన కారణం. చంద్రబాబు నాయుడు కూడా పవన్ కు మంచి ప్రయారిటీ ఇస్తున్నారు. అయితే కొన్ని విషయాల్లో పవన్ కు చికాకు తెప్పిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. షాడో సీఎంలుగా తయారయి కొన్ని ఫైళ్లను కొందరు నడిపించడాన్ని పవన్ కల్యాణ్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇతర శాఖల మంత్రుల విషయంలో జోక్యం చేసుకోవడమే కాకుండా అధికారులు కూడా కొందరి మాటే వినడం, జనసేన నేతలను పట్టించుకోకపోవడం కూడా ఆయన కలత చెందడానికి కారణంగా తెలుస్తుంది. అందువల్లనే ఆయన జర్క్ ఇవ్వడానకే పవన్ కల్యాణ్ ఈ రకమైన వైఖరిని అవలంబిస్తున్నారా? లేక నిజంగానే సనాతన ధర్మయాత్రలో ఉన్నప్పుడు ఎవరితో మాట్లాడుకూడదని భావించారా? అన్నది తెలియాల్సి ఉంది. మొత్తం మీద ఏపీ కూటమి ప్రభుత్వంలో ఏదో జరుగుతుందన్న వార్తలు మాత్రం జోరుగా వస్తున్నాయి.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## ఎమ్మెల్యేలు, ఎంపీలతో పవన్ సమావేశం...

**విజయవాడ, ఫిబ్రవరి 13, పెన్ పవర్:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇరవై మూడో తేదీన పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు. ఇరవై నాలుగో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాన్ని పవన్ సిద్ధం చేసుకునే అవకాశం ఉంది. అదే సమయంలో కూటమి పార్టీ ఎమ్మెల్యేల సమావేశం కూడా జరిగే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్.. అనారోగ్యంతో ఇటీవలి కాలంలో అధికార కార్యక్రమాల్లో లేరు. ఆయన నాలుగు రోజుల పాటు పుణ్యక్షేత్రాల పర్యటనకు కేరళ, తమిళనాడు వెళ్లారు. అక్కడి పర్యటన పూర్తయిన తర్వాత స్పాండిలైటిస్ కు కేరళ వైద్యం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ఆయన అక్కడి వైద్యం గురించి ఆరా తీశారు. ఇటీవలి కాలంలో పవన్ కల్యాణ్ పంథా కాస్త భిన్నంగా మారుతోందని జనసేన వర్గాలు చెబుతున్నాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున చేరేందుకు నేతలు ఆసక్తి చూపిస్తున్నారు.కానీ కూటమిలో ఏకాభిప్రాయం రావడం లేదు. వైసీపీని బలహీనం చేసేందుకు నేతల్ని చేర్చుకున్నా.. వారిలో చాలా మంది కేసుల భయంతో వస్తారని.. కేసుల మాఫీ కోసం వస్తారన్న అభిప్రాయం ఉంది. అదే సమయంలో కూటమి పార్టీ ల క్యాడర్ కూడా వైసీపీ హయాంలో హంగామా చేసిన వారిని చేర్చుకోవద్దని సోషల్ మీడియాలో బహిరంగంగా చెబుతున్నారు. చేరికల అంశంపైనా ఎమ్మెల్యేలు , ఎంపీలతో పవన్ మాట్లాడే అవకాశం ఉంది. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్ర కూడా అధికార పక్షమే పోషించాల్సి ఉంది. కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపక్షంగా వ్యవహరిస్తారని చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తే విషయంలో మాత్రం ఏమరుపాటుగా ఉండాల్సిన అవసరం లేదన్న సంకేతాలను పవన్ ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అసెంబ్లీకి ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం లేదు. అయినప్పటికీ సభను మూడు వారాలకుపైగా నిర్వహించనున్నారు. ఈ సమావేశాలకుజగన్తో పాటు ఎమ్మెల్యేలు రాకపోతే.. కనీసం లీవ్ లెటర్ పంపక పోతే అనర్హతా వేటు వేసే అంశాన్ని స్పీకర్ , డిప్యూటీ స్పీకర్ పరిశీలించే అవకాశం ఉంది. దీనిపై పార్టీ స్టాండ్ కూడా పవన్ అడిగి తెలుసుకునే అవకాశం ఉంది.ఎమ్మెల్యేల పనితీరుపైనా పవన్ ఈ సందర్భంగా అడిగి తెలుసుకునే అవకాశం ఉంది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు, నిధుల సమస్యలు, కూటమి పార్టీలతో సమన్వయం వంటి అంశాలపై విపులంగా పార్టీ నేతలతో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ కొన్ని కీలక నిర్ణయాలను ప్రకటించే అవకాశం ఉంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## గెలిచే సత్తా మాకే ఉంది.. ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీ మాదే..: బంగ్లాదేశ్ కెప్టెన్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ముందు బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటో ప్రత్యర్థి జట్లకు గట్టి హెచ్చరికలు పంపాడు. తమ జట్టును తేలిగ్గా తీసుకోవద్దని.. కుర్రాళ్లు మంచి ఊపు మీదున్నారని అగ్రశ్రేణి జట్లను ఉద్దేశించి మాట్లాడాడు. ఛాంపియన్లుగా నిలిచి, ట్రోఫీతో బంగ్లా గడ్డపై కాలుపెట్టే సమయం వచ్చిందని ప్రగల్భాలు పలికాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి బయదేరే ముందు జరిగిన విలేకరుల సమావేశంలో శాంటో ఈ వ్యాఖ్యలు చేశాడు.

"ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొంటున్న ఎనిమిది జట్లు బలమైనవే. ఛాంపియన్లుగా నిలిచేందుకు అన్ని జట్లకు అర్హత ఉంది. కాకపోతే, మునుపటి టోర్నీలతో పోలిస్తే, మేం మరింత బలంగా ఉన్నాం. గతంలో మాకు నాణ్యమైన పేస్ బౌలర్లు లేరు, కానీ ఇప్పుడు బలమైన పేస్ బౌలింగ్ యూనిట్ ఉంది. ఇక మణికట్టు స్పిన్నర్లకు, ఆల్‌రౌండర్లకు జట్టులో కొదవ లేదు.""జట్టులోని ప్రతి ఒక్కరు ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. అగ్రశ్రేణి జట్లను ఓడించగలమని నమ్ముతున్నారు. కానీ, మా విధిరాత ఎలా ఉందో.. అల్లా ఏమి రాశారో మాకు తెలియదు. కష్టపడతాం, విజేతలుగా నిలవడానికి మా వంతు కృషి చేస్తాం. ఛాంపియన్స్ ట్రోఫీ ఛాంపియన్లుగా లక్ష్యాన్ని చేరుకుంటాం.." అని శాంటో అన్నారు.

**రెండే విజయాలు**

ఇటువంటి మాటలు బంగ్లా కెప్టెన్‌కు కొత్తేమీ కాదు. రెండేళ్ల క్రితం భారత గడ్డపై జరిగిన వన్డే ప్రపంచ కప్ ప్రారంభానికి

ముందు ఇలాంటి ప్రగల్భాలే పలికాడు. తీరా చూస్తే రెండే రెండు విజయాలతో లీగ్ దశని ముగించారు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్ జట్టు.. నెదర్లాండ్స్ చేతిలో ఓటమి పాలవ్వడం గమనార్హం.

## ఊకో ఊకో బాధపడకు.. కోహ్లీని ఓదార్చిన రోహిత్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డేలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(55) ఆకట్టుకున్నాడు. గత కొంతకాలంగా ఫామ్ లేక పరుగులు చేయడానికి నానా తంటాలు పడుతోన్న కోహ్లీ ఈ మ్యాచ్‌లో తిరిగి గాడినపడినట్లే కనిపించాడు. తన శైలికి భిన్నంగా క్రీజ్‌లోకి వచ్చి రావడంతోనే దూకుడు ప్రదర్శించిన రన్ మెషిన్.. 50 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. క్రీజులో కోహ్లీ ఎలాంటి ఒత్తిడి లేకుండా యథేచ్ఛగా ఆడుతుండటం చూసి కోహ్లీ సెంచరీ చేయడం పక్కా అని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయారు. కానీ ఫ్యాన్స్ ఆశలు నిమిషాల్లోనే అడియాశలు అయ్యాయి. హాఫ్ సెంచరీ చేసిన కాసేపటికే అతడు ఔట్ అయ్యాడు. ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఓ చక్కని బంతితో కోహ్లీని పెవిలియన్ చేర్చాడు. బంతిని డిఫెన్స్ ఆడబోగా.. ఔట్ సైడ్ ఎడ్జ్ తీసుకుని నేరుగా కీపర్ ఫిల్ సాల్ట్ చేతుల్లో పడింది. దాంతో, కోహ్లీ తీవ్ర నిరాశతో క్రీజును వీడాడు.

**రోహిత్ ఓదార్పు..**

ఔటైన అనంతరం డగౌట్ చేరుకున్న కోహ్లీని రోహిత్ శర్మ ఓదార్చాడు. 'ఆ బంతిని అలా ఆడాల్సింది కాదు..' అన్నట్లుగా కోహ్లీ బాధపడుతుండగా.. హిట్‌మ్యాన్ ఊకో ఊకో బాధపడకు అని అతనికి సర్ది చెప్పాడు. 55 పరుగులు మంచి నాక్ ఆడావ్ అంటూ అతన్ని మెచ్చుకున్నాడు. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

## 2008 నుండి 2025 వరకు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్లు వీరే




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్‌లో ఇంతవరకూ ఒక్కసారి ట్రోఫీ నెగ్గకపోయినా క్రేజ్ విషయంలో మాత్రం అగ్రశ్రేణి జట్లతో సమానంగా ఉన్న టీమ్.. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ). టైటిల్ గెలవకున్నా.. జట్టుకు మద్దతనిచ్చే విషయంతో ఆర్‌సీబీ అభిమానులు తరువాతే ఎవరైనా. టోర్నీ ప్రారంభానికి ముందు 'ఈ సాలా కప్ నామ్దే' అని నానా హడావుడి చేయడం.. చివరకు వచ్చాక నిరాశతో ఏడుపు లెక్కించటం వారికి సర్వసాధారణం. కానీ, ఈ ఏడాది అలా కాదట. ఖచ్చింతంగా కప్పు కొట్టి తీరతామంటున్నారు.ఈ ఏడాది ఐపీఎల్ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు యాజమాన్యం కొత్త కెప్టెన్‌ను నియమించింది. 31 ఏళ్ల రజత్ పటిదార్ ను కొత్త సారధిగా ప్రకటించింది. ఇతడిపై భారీ ఆశలే పెట్టుకున్నారు.. ఆ జట్టు అభిమానులు. టైటిల్ గెలిచి తమ కలను నెరవేరుస్తాడని అప్పుడే మొదలెట్టేశారు. సోషల్ మీడియాలో వీరి హడావుడి మామూలుగా లేదు.ఇక 2008 నుంచి ఇప్పటివరకూ కెప్టెన్లు ఎవరన్నది చూస్తే.. పటిదార్‌కు ముందు ఏడుగురు జట్టును నడిపించారు. ఆర్‌సీబీ తొలి కెప్టెన్.. రాహుల్ ద్రావిడ్. 2008 ఐపీఎల్ తొలి సీజన్‌లో భారత మాజీ కెప్టెన్ ద్రవిడ్ జట్టును నడిపించారు. జాక్వెస్ కాలిస్, జహీర్ ఖాన్, డేల్ స్టెయిన్, అనిల్ కుంబ్లే వంటి దిగ్గజ ఆటగాళ్లు ఉన్నప్పటికీ, ఆర్‌సీబీ అప్పట్లో నిరాశపరిచింది. 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు విజయాలతో కింద నుండి రెండో స్థానంలో నిలిచింది.తరువాతి సంవత్సరాలలో.. ఇంగ్లండ్ దిగ్గజం పీటర్సన్, భారత స్పిన్ మాంత్రికుడు కుంబ్లే, కివీస్ స్పిన్నర్ వెట్టోరి, ఆసీస్ వెటరన్ వాట్సన్, భారత రన్ మెషిన్ కోహ్లీ, సఫారీ సీనియర్ డుప్లెసిస్ ఆర్‌సీబీ జట్టును నడిపించారు.

## బాలి దీవుల్లో నటి స్వేచ్ఛా విహారం



శాన్వి శ్రీవాస్తవ డెనిమ్ స్టైలిష్ వస్త్రధారణ





కేతికా శర్మ ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి

ఒంటరి దీవుల్లో స్వేచ్ఛా విహారాన్ని కోరుకోనిది ఎవరు? విదేశీ బీచ్ లు అయితే ఆ మజా వేరుగా ఉంటుంది. మాల్దీవులు, ఫిజీ, బాలి (ఇండోనేషియా) వంటి ఒంటరి దీవులు ఎప్పుడూ స్వేచ్ఛా విహారానికి వెల్ కం చెబుతాయి. ఇటీవల పలువురు బాలీవుడ్ కథానాయికల మల్దీవుల విహారానికి సంబంధించిన ఫోటోలు వీడియోలు వైరల్ అయ్యాయి. ఇప్పుడు బాలి నుంచి స్పెషల్ ట్రీట్ అందిస్తోంది మరో యువకథానాయిక.తాజాగా బాలీవుడ్ భామ ఐషా శర్మ 'బాలి' విహారయాత్ర నుంచి కొన్ని ఫోటోలను షేర్ చేసింది. వీటిలో ఐషా స్వేచ్ఛా విహారం యువతరాన్ని ఆకర్షించింది. ఐషా తన ముఖవర్చస్సు కోసం, టాన్ క్లియర్ చేసుకునేందుకు ముఖానికి ఫేసియల్ క్రీమ్ తో కనిపించింది. ఈ బ్యూటీ పూల్ సైడ్ ట్రీట్ కి సిద్ధమైంది. బీచ్ సైడ్ రిసార్ట్స్‌లో రీజనవేషన్ కోసం ప్రత్యేకించి తయారు చేసిన ద్రావణానికి సంబంధించిన వీడియోను కూడా ఐషా సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీనికి ఆసక్తికర వ్యాఖ్యను జోడించింది.నెమ్మదిగా ఉదయం, మృధువైన ఆచారాలు.. నాతో నేను ప్రశాంతంగా ఉండటాన్ని ఆస్వాధిస్తాను. నేను ఎలా ఉండాలనుకుంటున్నానో దానికి ప్రతిరోజూ ఒక అడుగు దగ్గరగా ఉన్నాను.. అని వ్యాఖ్యానించింది. అయితే ప్రధాని మోదీ ప్రకారం.. సెలబ్రిటీలు విదేశీ విహారయాత్రల కంటే భారతదేశ పర్యాటకం వృద్ధికి సహకరించేలా స్థానిక ఎగ్జోటిక్ లొకేషన్లను సెలబ్రిటీలు, ప్రజలు ఎంపిక చేయాలి. ఈ రూల్ ప్రకారం.. విదేశాల్లో షికార్లు తగ్గించిన కొందరు భామలు, స్వదేశంలో ఎగ్జోటిక్ లొకేషన్లకు ప్రాధాన్యతనిస్తున్నారు. గోవా, పారా దీప్, లక్షద్వీప్ వంటి దీవులకు వెళుతున్నారు. విదేశీ ఒంటరి దీవిలో స్వేచ్ఛను కోరుకున్న శర్మా గాళ్ బాలీ దీవులకు వెళ్లింది. ఈ సృష్టిలో అందమైన ప్రపంచాన్ని, అరుదైన ప్రదేశాలను వీక్షించే స్వేచ్ఛ అందరికీ ఉంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com